మన సమగ్ర ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY




| రాజన్న సిరిసిల్ల | ఆదివారం | 05.04.2026 | సంపుటి : 01 | సంచిక : 89 | పేజీలు : 08 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SUNDAY | 05.04.2026 | Volume : 01 | Issue : 89 | Pages : 08 | Cost : 2/- |

# బాసర మాస్టర్ ప్లాన్‌కు సీఎం రేవంత్ ఓకే

**రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి**

**ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్మాణాలు**

**6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు సిఎం శంకుస్థాపన**

**అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించిన రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,ఏప్రిల్ 04 :** బాసర ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 6న బాసర సరస్వతి ఆలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. సుమారు రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించి సమగ్ర మాస్టర్ ప్లాన్ ఇప్పటికే సిద్ధం కాగా, ఆలయాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రహదారులు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆలయ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈవీ వాహనాలనే అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నియంత్రణలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ, ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశంచేశారు. బాసర ఆలయ అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం. ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మిగతా2లో...



# దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు

**తిరువనంతపురం, 04 :** జనాభా నియంత్రణతో దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ స్థానాలు కోల్పోతాయంటూ చేస్తున్న వాదనల్లో నిజం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కొందరు కావాలనే ఈ వాదనను తెరపైకి తెచ్చారని అన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ అధికారంలోకి వస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎల్డీఎఫ్ ఉద్వాసనకు కౌంట్‌డౌన్ మొదలైందని చెప్పారు. తిరువళ్లలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ, కేరళ అభివృద్ధిపై కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి ఎన్నడూ దృష్టి పెట్టలేదని, 2004-2014 మధ్య కేరళ అభివృద్ధికి అప్పటి కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం కేటాయించిన మొత్తం కంటే తమ ప్రభుత్వం ఎక్కువ కేటాయి ంచిందని చెప్పారు. 'ఇంతకుముందు కూడా ఇక్కడకు వచ్చాను. కానీ ఈసారి అన్నివైపుల నుంచి మార్పు కోరుతున్న మిగతా2లో...



# గడవు ముగుస్తోంది...

**- ఇరాన్‌కు మరోమారు ట్రంప్ హెచ్చరిక**

**వాషింగ్టన్,ఏప్రిల్ 04 :**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు మరోసారి వార్నింగ్ ఇచ్చారు. తమతో ఒప్పందం చేసుకోవడానికి లేదా హర్మూజ్ జలసంధిని తెరవడానికి ఇరాన్ కు ఇచ్చిన పది రోజుల గడువు దగ్గరపడిందన్నారు. సమయం మించిపోతోందని, మిగతా2లో...

# కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి

**రేవంత్ ఆదేశాలతోనే దాడికి వ్యూహం:తీవ్రంగా ఖండించిన హరీష్ రావు**



**హైదరాబాద్,ఏప్రిల్ 04 :** ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గూండాల దాడిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి అని, ప్రజాస్వామ్యం పై సీఎం చేయించిన దాడి అని ఆరోపించారు. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహ రిస్తున్న కాంగ్రెస్ నాయకుల మిగతా2లో...

# బిఆర్ఎస్ ఖాతాలో ఇబ్రహింపట్నం, క్యాతన్‌పల్లి

**● పట్నం చైర్మన్‌గా టేకుల సుదర్శన్ రెడ్డి ఎన్నిక ● క్యాతన్‌పల్లి ఛైర్‌పర్సన్‌గా గొడిశెల సంధ్యారాణి ఎన్నిక ● రెండుచోట్లా ఎన్నికలకు దూరంగా ఉన్న కాంగ్రెస్**



**హైదరాబాద్, 04 :** రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా టేకుల సుదర్శన్‌రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్‌గా భాజపా కౌన్సిలర్ ముత్యాల శ్యామలను ఎన్నుకున్నారు. మరోవైపు మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీని కూడా గులాబీ పార్టీ దక్కించుకుంది. మిగతా2లో...

# మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

**● బావిలోకి దూసుకెళ్లిన కారు ● ఒకే కుటుంబానికి చెందిన 9మంది మృతి**



**ముంబై,ఏప్రిల్ 04 :**మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న బావిలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కారులో ఉన్న 9 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారని మృతుల బంధువులు తెలిపారు. నాసిక్ జిల్లా డిండోరీ తాలూకాలో ఈ ప్రమాదం జరిగింది. శివాజీ నగర్‌లో ఓ శుభకార్యానికి హాజరై తిరిగి తమ స్వగ్రామానికి వెళుతుండగా వారిని మృత్యువు కబలించింది. వివరాల్లోకి వెళ్తే.. నాసిక్ జిల్లాలోని డిండోరీ ప్రాంతానికి చెందిన సునీల్ దత్తాత్రేయ దర్గుడే (34).. తన భార్య రేష్మా దర్గుడే (30), కుమార్తె రాఖీ అలియాస్ గుణవతి దర్గుడే, వదిన ఆశా దర్గుడే (32), ఆమె కుమారుడు శ్రేయాస్ దర్గుడే, కుమార్తె శ్రిష్టి దర్గుడేతో కలిసి కారులో శివాజీనగర్‌లో శుక్రవారం రాత్రి జరిగిన మిగతా2లో...

# రాష్ట్రేతర ఓటర్లకు ప్రభుత్వం శుభవార్త

**- ఓటేయడానికి వెళ్లే ఉద్యోగులకు ప్రత్యేక సెలవు**



**హైదరాబాద్,ఏప్రిల్ 04 :** ఐదు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరిగే ప్రజాస్వామ్య పండుగలో ఓటర్లు చురుగ్గా పాల్గొనేలా ప్రోత్సహించేందుకు.. ఆయా రాష్ట్రాలకు చెందిన వారై ఉండి తెలంగాణలో నివసిస్తున్న ఓటర్ల కోసం ప్రత్యేక సెలవులను ప్రకటించింది. ఈ మేరకు కార్మిక , ఉపాధి శాఖ అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. మిగతా2లో...

# తెలంగాణ సంపద కొల్లగొడుతున్న రేవంత్

**కాంగ్రెస్ ఎన్నికల ఫండ్ కోసం రాష్ట్ర సంపద తరలింపు**

**బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ఘాటు విమర్శలు**


2లో

# సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులు

**● బాస్‌ల పేరుతో హానికరమైన మెయిల్స్**

**● అప్రమత్తంగా ఉండాలని సిపి సజ్జన్నార్ హెచ్చరిక**



**హైదరాబాద్,ఏప్రిల్ 04 :** వ్యాపార సంస్థల అధినేతలు, సీఈఓలు, సీఎఫ్ఓలే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు సరికొత్త వాట్సాప్ మోసాలకు పాల్పడుతున్నారని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ హెచ్చరించారు. సంస్థల అధికారిక ఈమెయిల్స్‌కు హానికరమైన ఫిషింగ్ లింకులు పంపడం ద్వారా కంప్యూ టర్లలోకి మాల్వేర్‌ను ప్రవేశపెడుతున్నారని పేర్కొన్నారు. దీనివల్ల సిస్టమ్స్‌పై నేరగాళ్లు పూర్తిస్థాయి రిమోట్ యాక్సెస్‌ను పొందుతూ అక్రమాలకు తెరలేపుతు న్నారని చెప్పారు. ఈ మేరకు వివరాలు వెల్లడిస్తూ ఓ ప్రెస్‌నోట్ రిలీజ్ చేశారు. సిస్టమ్ నియం త్రణలోకి వచ్చిన తర్వాత అందులో యాక్టివ్‌గా ఉన్న వాట్సాప్ వెబ్ సెషన్లను నేరగాళ్లు చాకచ క్యంగా వినియోగిస్తు న్నారని సీపీ తెలిపారు. మిగతా2లో...

## బాసర మాస్టర్ ప్లాన్‌కు సీఎం రేవంత్ ఓకే

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, శాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి ఉండాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను, రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రోడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పరిసరాల్లో ఈవీ వాహనాలను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా నిబంధనలు కఠినతరం చేయాలని ఆదేశించారు. తిరుమల తరహాలో అన్ని ఆలయాల పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నిబంధనలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశానికి మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ నెల 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. రూ.225 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

## బిఆర్ఎస్ ఖాతాలో ఇబ్రహింపట్నం, క్యాతన్‌పల్లి

(మొదటి పేజీ తరువాయి)

ఇక్కడ ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి సంధ్యారాణి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్ పదవిని సీపీఐ అభ్యర్థి సరిత దక్కించుకున్నారు. ఈ ఎన్నికకు కాంగ్రెస్ కౌన్సిలర్లు దూరంగా ఉన్నారు.

గత కొన్ని రోజులుగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికపై ఉత్కంఠ వీడింది. ఎట్టకేలకు ఈ మున్సిపాలిటీని భారత్ రాష్ట్ర సమితి కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి టేకుల సుదర్శన్‌రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్‌గా బీజేపీ కౌన్సిలర్ ముత్యాల శ్యామలను ఎన్నుకున్నారు. మరోవైపు.. ఈ ఎన్నికలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్నికను వాయిదా వేయాలని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ 55 రోజులు క్యాంప్ నిర్వహించిందని కాంగ్రెస్ ఆరోపించింది. ముగ్గురు కౌన్సిలర్లపై కోర్టులో కేసు కొనసాగుతున్న నేపథ్యంలో ఎన్నిక నిర్వహించడం సరైనది కాదని ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అయితే కోర్టు ఆదేశాల మేరకు ఎన్నిక నిర్వహించామని ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. దీంతో ఎన్నికల ప్రక్రియ కొనసాగింది. ఈ ఎన్నికలో భారత్ రాష్ట్ర సమితి తరఫున సుదర్శన్ రెడ్డి ఛైర్మన్ అభ్యర్థిగా పోటీ చేయగా, కాంగ్రెస్ తరఫున ఆకుల యాదగిరి పేరును ప్రతిపాదించారు. ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలను చేతులు ఎత్తే విధానంలో నిర్వహించారు. ఎట్టకేలకు బీఆర్ఎస్ ఈ మున్సిపాలిటీని తన ఖాతాలో వేసుకుంది. గతంలో అనేక విధ్యాలుగా గొడవలకు కారణంగా మారిన క్యాతనపల్లి మున్సిపాలిటీ పీఠాన్ని అధికారిక కాంగ్రెస్ పార్టీ దక్కించుకోలేకపోయింది. మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా బీఆర్ఎస్ కౌన్సిలర్ గొడిశెల సంధ్యారాణి ఎన్నికయ్యారు. సీపీఐ మద్దతుతో ఆమె మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికల్లో విజయం సాధించారు. ఇక బీఆర్ఎస్ మద్దతుతో సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరిత వైస్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్, సీపీఐ పొత్తు పెట్టుకోగా, 22 వార్డులకుగాను 10 వార్డుల్లో బీఆర్ఎస్, 4 వార్డుల్లో సీపీఐ అభ్యర్థులు గెలుపొందారు. బీఆర్ఎస్–సీపీఐ కూటమికి స్పష్టమైన బలం ఉన్నది. కాంగ్రెస్ అభ్యర్థులు ఏడు స్థానాల్లోనే గెలిచారు. కానీ, మంత్రి వివేక్, కాంగ్రెస్ నేతల అరాచకాల వల్ల గతంలో ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియ నిలిచిపోయింది. చివరకు కోర్టు ఆదేశాలతో శనివారం క్యాతనపల్లి మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికను నిర్వహించారు. తాజాగా నిర్వహించిన మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికకు కాంగ్రెస్ కౌన్సిలర్లు దూరంగా ఉన్నారు. బీఆర్ఎస్, సీపీఐ నుంచి ఎన్నికైన 14 మంది కౌన్సిలర్లు మాత్రం ఎన్నికకు హాజరయ్యారు. ఇక కోరం ఉండటంతో ఎన్నిక ప్రక్రియను సజావుగా కొనసాగించారు. దీంతో గొడిశెల సంధ్యారాణి మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. ఇక బీఆర్ఎస్ మద్దతుతో సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరిత వైస్ ఛైర్మన్‌గా గెలుపొందారు.

## కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి

(మొదటి పేజీ తరువాయి)

తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోందని మండిపడ్డారు.ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాల పైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా లేనట్లా?. కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, మీడియాపై దాడులు నిత్యకృత్యం కావడం సిగ్గుచేటని అన్నారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయారా? ఎందుకు అడ్డుకోవడం లేదంటూ ప్రశ్నించారు. ఒకవైపు ' హేట్ స్పీచ్ బిల్ ' పేరుతో ప్రజలు, ప్రతిపక్షాల నోళ్లు మూయిస్తూ, మరోవైపు కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించడమేనా మీ ప్రజా పాలన? అంటూ నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యమని చెబుతూ గూండా రాజ్యం అమలు చేస్తారా? అని అన్నారు . సీఎం, మంత్రులు ఇతర రాష్ట్రాల్లో పొలిటికల్ టూర్లు చేస్తూ పాలనను గాలికి వదిలేసారని విమర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఉంటే, ఇక్కడ పాలనను ఎవరు చూస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాలపై దాడులు చేయాలని సందేశాలు ఇచ్చారా? కాంగ్రెస్ నాయకులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారా? అంటూ అనుమానం వ్యక్తం చేశారు. ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి ఇప్పుడు, ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నారు.

మీ అణచివేతలకు, నిర్బంధాలకు, దాడులకు బీఆర్ఎస్ పార్టీ అదరదు, బెదరదని స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌ను అడుగడుగునా నిలదీస్తూనే ఉంటాం, ప్రజల తరఫున పోరాటం చేస్తూనే ఉంటామని వివరించారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడులు జరిపిన కాంగ్రెస్ గూండాలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని రాష్ట్ర డీజీపీకి డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు ఆపకపోతే ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుందని, తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

## రాష్ట్రేతర ఓటర్లకు ప్రభుత్వం శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికలు జరుగుతున్న అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు , పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన ఓటర్లు ఎవరైతే తెలంగాణలో ఉద్యోగ రీత్యా లేదా ఇతర పనుల నిమిత్తం స్థిరపడ్డారో.. వారందరికీ తమ సొంత రాష్ట్రాల్లో ఓటు హక్కు వినియోగించు కోవడానికి ఈ వెసులుబాటు కల్పించింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.. ఈ సెలవు కేవలం ప్రభుత్వ కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రైవేట్ రంగాలకు కూడా వర్తిస్తుంది. రాష్ట్రంలోని అన్ని రకాల ఫ్యాక్టరీలు, వాణిజ్య సంస్థలు, దుకాణాలు, ఇతర సంస్థలలో పనిచేస్తున్న అర్హులైన కార్మికులకు, ఉద్యోగులకు పోలింగ్ రోజున 'పెయిడ్ హాలిడే' ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఓటు వేయడానికి వెళ్లే ఉద్యోగుల జీతంలో ఎటువంటి కోత విధించకూడదని యాజమాన్యాలకు సూచనలు జారీ అయ్యాయి. అసోం, కేరళ మరియు పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన ఓటర్ల కోసం ఏప్రిల్ 9వ తేదీన సెలవు ప్రకటించారు. తమిళనాడు ఓటర్ల కోసం ఏప్రిల్ 23వ తేదీన ప్రత్యేక సెలవు వర్తించనుంది. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో వివిధ దశల్లో ఎన్నికలు జరుగుతున్నందున, అక్కడి ఓటర్ల కోసం ఏప్రిల్ 23 మరియు ఏప్రిల్ 29 తేదీల్లో సెలవులను కేటాయించారు. ప్రతి ఒక్కరూ తమ ప్రాథమిక హక్కు అయిన ఓటును వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడిన వారు సుదూర ప్రాంతాలకు ప్రయాణించి ఓటు వేయడానికి తగిన సమయం కల్పించడమే ఈ ఉత్తర్వుల ప్రధాన ఉద్దేశం. ఈ నిబంధనలను ఉల్లంఘించే సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని కూడా అధికారులు హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువను గుర్తించి, ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం కోరుతోంది.

## ప్రయివేటు విద్యాసంస్థల ఫీజుల దోపిడీ పై సీఎం మౌనం ఎందుకు?

### - ఫీజుల నియంత్రణ బిల్లుపై..

### ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఎందుకు పెట్టటం లేదు? : కల్వకుంట్ల కవిత




**హైదరాబాద్,ఏప్రిల్ 04 ల:** కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టేం దుకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. పేద, మధ్య తరగతి ప్రజలను ఆగం చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల మీద రాష్ట్ర ప్రభుత్వానికి అంత ప్రేమెందుకని నిలదీశారు. మహిళా బిల్లు కోసం ప్రత్యేకంగా పార్లమెంట్ సమావేశాలు నిర్వహించినప్పుడు లక్షలాది మంది పేద, మధ్య తరగతి కుటుంబాలకు న్యాయం చేసేందుకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు ఎందుకు నిర్వహించటం లేదని ప్రశ్నించారు. వెంటనే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని కోరారు. దీనిపై తెలంగాణ విద్యా కమిషన్ ముసాయిదా బిల్లు సిద్ధం చేసి నెలలు గడుస్తున్నా ఎందుకు కాలయాపన చేస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీపై ముఖ్యమంత్రి ఎందుకు మౌనం వహిస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు.ముసాయిదా బిల్లు సిద్ధమైన తర్వాత కూడా భారీ ఎత్తున కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు పెంచాయని గుర్తు చేశారు. సామాన్య ప్రజలు ఫీజులు చెల్లించలేక ఆగమవుతుంటే ప్రభుత్వం మాత్రం ఈ బిల్లును అటకెక్కించిందని మండిపడ్డారు. ఫీజుల దోపిడీ కారణంగా సామాన్య కుటుంబాల జీవితకాలపు పొదుపు మొత్తం హారతి కర్పూరంలా కరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

**నేడు సేవ్ సింగరేణి రౌండ్ టేబుల్ సమావేశం**

సింగరేణి సంస్థను కాపాడేందుకు తెలంగాణ జాగృతి, హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో ఆదివారం సేవ్ సింగరేణి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నారు. బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొంటారు. సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహణ, సంస్థకు ప్రభుత్వం ఇవ్వాల్సిన బకాయిలు, అలియాస్ పేర్ల అంశం, కారుణ్య నియమాకాలు, సంస్థ మనుగడ కోసం చేపట్టాల్సిన చర్యలను ఈ సమావేశంలో చర్చించనున్నారు.

## దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు

(మొదటి పేజీ తరువాయి)

బలమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. కేరళలో అతిపెద్ద మార్పు రాబోతోంది. తొలిసారి బీజేపీ–ఎన్డీయే ప్రభుత్వం కేరళలో అధికారంలోకి రాబోతోంది' అని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎల్డీఎఫ్–యూడీఎఫ్ ప్రభుత్వాలు ఎప్పుడూ ఈ ప్రాంతం గురించి పట్టించుకోలేదని, రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, చాలా ఏళ్లుగా ఒక్క ప్రధాన బ్రిడ్జి కూడా నిర్మించ లేదని, మెడికల్ కాలేజీ పరిస్థితి దయనీయంగా ఉందని విమర్శించారు. కనీస మౌలిక సదుపాయాలు లేకుండా జీవన ప్రమాణాలు ఏ స్థాయిలో ఉంటాయనేది ఎవరైనా ఊహించవచ్చని అన్నారు. ఎన్డీయే విధానాలతో ప్రతి ఒక్క వర్గానికి, ముఖ్యంగా మహిళలు ఎంతో లబ్ధి పొందుతున్నారని ప్రధాని అన్నారు. వలస కార్మికులకు ఉద్యోగాలు కల్పన కేరళలో అతిపెద్ద సమస్యగా ఉందని, బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని సమస్యలను పరిష్కరిస్తామని, ఇది మోదీ ఇచ్చే హామీ అని ప్రధాని భరోసా ఇచ్చారు. ఈశాన్య రాష్ట్రాలు, గోవా తరహాలోనే కేరళను అభివృద్ధి చేస్తామని అన్నారు. శబరి రైల్వే ప్రాజెక్టు నిలిచిపోవడానికి ఎల్‌డీఎఫ్ కారణమని విమర్శించారు. బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని అడ్డంకులూ తొలగిపోతాయని భరోసా ఇచ్చారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఈశాన్య రాష్ట్రాల్లో మాదిరిగా అభివృద్ధి ప్రాజెక్టులు చేపడతామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ ఆయన.. పశ్చిమాసియా అంశంపై భయాన్ని సృష్టించే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. కేరళలో శబరిమల రైల్వే ప్రాజెక్టు కొత్త అవకాశాలను తీసుకురాగలదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇది శబరిమలకు ప్రత్యక్ష అనుసంధానాన్ని మెరుగుపరుస్తుందని.. స్థానిక వ్యాపారాలకు కొత్త ఊపునిస్తుందని చెప్పారు. యువతకు కొత్త ఉపాధి మార్గాలను తెరుస్తుందని వివరించారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అసంపూర్తిగా వదిలేసిందని విమర్శించారు. భాజపా డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇలాంటి అడ్డంకులన్నీ తొలగిపోతాయన్నారు.కాగా, కేరళ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న ఒకే విడతలో జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

## గడవు ముగుస్తోంది...

(మొదటి పేజీ తరువాయి)

విధ్వంసానికి 48 గంటల సమయమే ఉందన్నారు. అంతా భగవంతుడి దయ! అంటూ ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. మరోవైపు అమెరికాకు చెందిన ఎఫ్–15 యుద్ధవిమానాన్ని ఇరాన్ కూల్చివేసిన విషయం తెలిసిందే. అయితే ఇందుకోసం అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థలను ఉపయోగించినట్లు ఇరాన్ వెల్లడించింది.గగనతలంపై పూర్తి నియంత్రణ ఉందని ఇరాన్ సైన్యం పేర్కొంది.

## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ఓ ఫంక్షన్‌కు వెళ్లారు. వేసవి సెలవులు కావడంతో.. ఫంక్షన్ అనంతరం రేష్మా దర్గుడే మేనకోడళ్లు మాధురి, శ్రావణి.. అశా దర్గుడే మేన కోడలు సమృద్ధి కూడా వారితో ఇండోర్ గ్రామానికి బయలుదేరారు. తిరుగు ప్రయాణంలో డిండోరీ తాలూకా కేంద్రంలో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ఓ బావిలోకి దూసుకెళ్లింది. అది గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్స్ సహాయక చర్యలు చేపట్టారు. క్రేన్ సాయంతో కారును బయటికి తీశారు. ఆ కారులో 8 మృతదేహాలు ఉన్నాయి. కారు నుంచి బయటపడిన మరో బాలిక మృతదేహాన్ని గజ ఈతగాళ్లు వెతికి వెలికి తీశారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికిగల కారణాలపై ఆరా తీస్తున్నట్లు తెలిపారు. ప్రమాద సమయంలో సునీల్ దత్తాత్రేయ దర్గుడే కారు నడుపుతున్నట్లు తమ ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పేర్కొన్నారు. కాగా ఈ ప్రమాదంలో మరణించిన ఆరుగురు పిల్లలు 7 నుంచి 14 ఏళ్ల మధ్య వయసు వారేని తెలిపారు. ఆ ఆరుగురిలో ఒకరు బాలుడు, ఐదుగురు బాలికలు ఉన్నట్లు చెప్పారు.

## తెలంగాణ సంపద కొల్లగొడుతున్న రేవంత్

**వరంగల్,ఏప్రిల్ 04 :** తెలంగాణ ప్రజల సంపదను రేవంత్ రెడ్డి కొల్లగొడుతున్నారని ఈటల రాజేందర్ ఆరోపణలు గుప్పించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల కోసం రాష్ట్ర ప్రజల సంపదను తరలిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆరు గ్యారెంటీలు, ఫీజురీయింబర్స్‌మెంట్ సహా పలు అంశాలపై సీఎంకు ప్రశ్నలు సంధించారు. తెలంగాణ ఎన్నికల వేళ ఆరు గ్యారంటీలు–66 హామీల పేరుతో ప్రజలను ఆయన మోసం చేశారని ఎంపీ ఈటల ఆగ్రహించారు. రాష్ట్ర ప్రజానీకం గంపెడు ఆశలతో కాంగ్రెస్‌కు అధికారం కట్టబెడితే.. చట్ట సభల్లో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వ్యక్తిగత దూషణలతో కాలం వృథా చేశారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 నుంచి ఫీజురీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో రూ.600 కోట్లు మాత్రమే విడుదల చేసిందని ధ్వజమెత్తారు. పేద విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి సర్కార్ చెలగాటం ఆడుతోందని ఆగ్రహించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలు ఎలా సాధ్యమవుతుందని ఎన్నికల వేళ అగినప్పుడు.. తాను చేసి చూపిస్తానని రేవంత్ ప్రగల్భాలు పలికారని చెప్పారు. ఇప్పుడు హామీలు అమలు చేయకుండానే చేసినట్లు చెప్పుకుంటున్నారని విమర్శించారు. వేల కోట్ల విలువ చేసే భూములను ప్రైవేట్ వ్యక్తులతో కలిసి సీఎం రేవంత్ అమ్ముకుంటున్నారంటూ ఎంపీ ఈటల రాజేందర్ సంచలన ఆరోపణలు చేశారు.

## సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులు

(మొదటి పేజీ తరువాయి)

సీఈఓ లేదా సీఎఫ్ఓల పేరుతో అకౌంటెంట్లకు తప్పుదారి పట్టించే సందేశాలను పంపిస్తూ నమ్మిస్తున్నారని వెల్లడించారు. తాము అత్యవసర సమావేశంలో ఉన్నామని, ఫోన్ ఎత్తడం వీలుపడదని చెబుతూ కోట్లాది రూపాయలు కాజేస్తున్నారని పేర్కొన్నారు. సోషల్ ఇంజనీరింగ్ వ్యూహాలతో తక్షణమే తమ ఖాతాలకు డబ్బును బదిలీ చేయించుకుంటు న్నారని చెప్పారు. పై అధికారుల నంబర్ల నుంచే సందేశాలు వస్తుండటంతో అకౌంటెంట్లు కూడా నిజమేనని నమ్మి మోసపోతున్నారని అన్నారు. ఇటీవల హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఇటువంటి కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. ప్రతి కంపెనీ కూడా ఇటువంటి సైబర్ దాడుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాట్సాప్‌లో పై అధికారుల పేరుతో వచ్చే ఆర్థిక అభ్యర్థనలను గుడ్డిగా నమ్మకూడదని పేర్కొన్నారు. వెంటనే అధికారులకు నేరుగా ఫోన్ చేసి ఆ సందేశం నిజమేనా కాదా అని ధృవీకరించుకోవాలని చెప్పారు. ఆఫీసు సిస్టమ్స్‌లో నాణ్యమైన ⌐÷ర్వాల్స్, యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్‌లను నిరంతరం అప్‌డేట్ చేసి ఉంచాలని అన్నారు. వాట్సాప్ వెబ్ వాడిన ప్రతిసారి తప్పకుండా లాగౌట్ చేయడం మర్చిపోవద్దని తెలిపారు. సాంకేతిక భద్రతా ప్రమాణాలను పాటించడం ద్వారానే ఇటువంటి దాడులను ఎదుర్కోగలమని పేర్కొన్నారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని సజ్జనర్ చెప్పారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా జాగ్రత్త వహించాలని వివరించారు.

## కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్ మొదలు: కెటిఆర్

**హైదరాబాద్,ఏప్రిల్ 04 :** క్యాతనపల్లి, ఇబ్రహీంపట్నం పీఠాలు బీఆర్ఎస్ కైవసం కావడం హర్షణీయమని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. అధికార కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ఆ స్థానాలను బీఆర్ఎస్ దక్కించుకుందన్నారు. అణచివేత, అప్రజాస్వామిక చర్యలకు రాష్ట్రంలో తావులేదని ఈ తీర్పు స్పష్టం చేసింది. కాంగ్రెస్‌కు ప్రజాక్షేత్రంలో కౌంట్‌డౌన్ మొదలైందని ఈ ఫలితాలు చెప్పాయి. మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లుగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు‘ అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

# చెన్నారావుపేటలో ఉచిత చెస్ట్ ఎక్స్-రే శిబిరం

- ఆరోగ్యమే మహాభాగ్యం: సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి
- నేటి నుండి ఇతర గ్రామాల్లోనూ నిర్వహణ: మెడికల్ ఆఫీసర్ సరోజ





**చెన్నారావుపేట ఏప్రిల్ 04 (ప్రజావాణి):** మండల కేంద్రమైన చెన్నారావుపేటలో శనివారం ఉచిత చెస్ట్ ఎక్స్-రే శిబిరాన్ని గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి ప్రారంభించారు. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన వైద్యం అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...ఆరోగ్యమే మనిషికి అసలైన సంపద అని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ ఆరోగ్య పట్ల అవగాహన కలిగి ఉండాలని ముఖ్యంగా శ్వాసకోశ సంబంధిత సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఇలాంటి ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను ప్రజల ముంగిటకే తీసుకురావడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ సరోజ మాట్లాడుతూ.. ఈ చెస్ట్ ఎక్స్-రే కార్యక్రమం కేవలం చెన్నారావుపేటకే పరిమితం కాదని సోమవారం నుండి మండలంలోని గురిజాల సూరిపెల్లి పాపయ్యపేట అమీనాబాద్ గ్రామాల్లో కూడా ఈ శిబిరాలను నిర్వహిస్తామని ఆయా గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ భద్రయ్య, సూపర్‌వైజర్ రమేష్, ఉప సర్పంచ్ దొంతి శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ జున్నూతుల రామ్ రెడ్డి, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మ రక్షణకు ప్రతి హిందువు నడుం బిగించాలి



**రాయికల్:ఏప్రిల్ 04 (ప్రజావాణి):** హిందూ ధర్మ రక్షణకు ప్రతి హిందువు నడుం బిగించాలని ధర్మజాగరణ ఆదిజాంబవ ప్రాంత ప్రయోజన ప్రముఖ్ శ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి అన్నారు. శనివారం రాయికల్ పట్టణంలో ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి రాయికల్ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాయికల్ మండల ఆదిజాంబవ ప్రముఖ్ గా జాగర్ల గంగాధర్, పట్టణ ప్రముఖ్ గా మారంపెల్లి సాయిలు లను నియమించారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి మాట్లాడుతూ.... జన్మనిచ్చిన భూమిని, నీటిని ఇచ్చే నదులను, నీడనిచ్చే చెట్లను సమస్త ప్రకృతిని తల్లిగా భావించడం హిందూ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకత అన్నారు. మనమంతా హిందువులం, రక్తసంబంధం ఉన్న బంధువులం అని పేర్కొన్నారు. మతం మారిన హిందువులను తిరిగి హిందూ మతంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా పరియోజన ప్రముఖ్ కాయితి గంగాధర్, మండల ప్రముఖ్ సురేందర్, సిద్ధం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ప్రతి బూత్ లో బిజెపి జెండా ఎగురవేయాలి



**ప్రజావాణి శాయంపేట మండల్:** శాయంపేట మండలం కేంద్రంలో నిర్వహించినటువంటి విలేకరుల సమావేశంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ, ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీ స్థాపన దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రతి కార్యకర్తకు గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. పార్టీ దేశాభివృద్ధి, జాతీయత, ప్రజాసేవ లక్ష్యాలతో ముందుకు సాగుతూ కోట్లాది ప్రజల విశ్వాసాన్ని పొందిందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో శాయంపేట మండలంలోని ప్రతి బూత్ స్థాయిలో పార్టీ జెండాను ఎగురవేసి, పార్టీ పట్ల మన అంకితభావాన్ని చాటుకోవాలని సూచించారు. మండలంలోని ప్రతి గ్రామంలో, ప్రతి బూత్ పరిధిలో కార్యకర్తలు సమన్వయంతో పని చేసి, పార్టీ జెండా ఎగురవేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రామకృష్ణ గారు అన్నారు. అలాగే ప్రతి కార్యకర్త తమ ఇంటిపై కూడా బీజేపీ జెండా కట్టుకోవాలని, ఇది పార్టీ పట్ల గౌరవం మాత్రమే కాకుండా, ప్రజలకు ఒక స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి మరింత దోహదం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. అలాగే యువత, మహిళలు, రైతులు, కార్మికులు వంటి ప్రతి వర్గం ప్రజలను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి బూత్‌లో కనీసం పది మంది కార్యకర్తలు పాల్గొని, ఉత్సాహభరితంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. ఈ వేడుకలు కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా, పార్టీ పట్ల మన నిబద్ధతను, దేశాభిమానం ప్రతిబింబించేలా జరగాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో, సమన్వయంతో ముందుకు సాగితే శాయంపేట మండలంలో పార్టీ మరింత బలపడుతుందని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. చివరిగా, మండలంలోని ప్రతి కార్యకర్త, నాయకులు, ప్రజలు అందరూ ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని నరహరిశెట్టి రామకృష్ణ కోరారు.

# జిల్లా స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో సత్తా చాటిన కృష్ణవేణి విద్యార్థులు





**రాయికల్:ఏప్రిల్ 04 (ప్రజావాణి):** రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన విద్యార్థులు శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపులో నిర్వహించిన జిల్లాస్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో 12 సంవత్సరాల పాయింట్ ఫైట్ విభాగంలో కె. కైవల్య గోల్డ్ మెడల్, బి రిత్విక్ సిల్వర్ మెడల్, ఆద్య సిల్వర్ మెడల్, శ్రీకృతి బ్రాంజ్ మెడల్ సాధించగా 15 సంవత్సరాల విభాగంలో పి. కృష్ణ గోల్డ్ మెడల్, జి. మనోజ్ సిల్వర్ మెడల్, ఆర్. అక్షయ్ బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఈ విద్యార్థులకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, కావేరి పిల్లల హాస్పిటల్ డాక్టర్ మోర సుమన్ కుమార్, రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ లు మెడల్స్ అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ జూపల్లి తిరుపతి రావు, ప్రిన్సిపాల్ జూపల్లి వేణుగోపాల్ రావు, కరాటే మాస్టర్ సంతోష్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# పిరికిపంద చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం..

- తెలంగాణ ప్రజానాయకుడిపై పిచ్చి చేష్టలా...?
- ఇందిరమ్మ రాజ్యం కాదు... గుండా రాజ్యం..!
- గుండాలపై చర్యలు తీసుకోకుంటే గజ్వేల్ అగ్నిగుండంగా మారుతుంది
- దుబ్బాక ఎమ్మెల్యే, సిద్ధిపేట జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి గారి హెచ్చరిక..



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం ఏప్రిల్ 04:** గజ్వేల్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని దుబ్బాక ఎమ్మెల్యే, సిద్ధిపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చేలా జరిగిన ఈ ఘటనను ఏ విధంగానూ సహించబోమని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకత్వంపై ఇలాంటి దాడులు చేయడం కాంగ్రెస్ నాయకుల అసహనం, నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. రాజకీయ భిన్నాభిప్రాయాలు ఉన్నా, హింసాత్మక చర్యలకు దిగడం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానపరచడమేనన్నారు. ఈ ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. తెలంగాణ ప్రజల గౌరవాన్ని దెబ్బతీసే ఇలాంటి చర్యలను యావత్ తెలంగాణ ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రానికి చెందిన ప్రధాన ప్రతిపక్ష నాయకుడికి సంబంధించిన కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు దౌర్జన్యానికి దిగడం ఏమిటని ప్రశ్నించారు. ఫోటోలు ఏర్పాటు చేయాల్సి ఉంటే సంబంధిత అధికారులు చూసుకోవాలి కానీ, కాంగ్రెస్ నాయకులకు సంబంధం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణలో శాంతి భద్రతలు అదుపు తప్పుతున్నాయనడానికి గజ్వేల్‌లో జరిగిన ఈ దాడే ఉదాహరణ అన్నారు. కెసిఆర్ హయాంలోనే గజ్వేల్‌కు అభివృద్ధి దిశగా మైలురాయి పడిందని, ప్రస్తుతం విమర్శలు చేసే నాయకులు ఈ రెండేళ్లలో గజ్వేల్ నియోజకవర్గానికి ఏమి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.
బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. 24 గంటల్లో చర్యలు తీసుకోకపోతే తెలంగాణ అగ్ని బాటగా మారుతుందని హెచ్చరించారు.

# ఏప్రిల్ 6న ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవాలి...బీజేపీ. మండల అధ్యక్షులు. బండి శ్రీనివాస్



**రేగొండ (ప్రజావాణి):-** మండలంలోని అన్ని బూత్ లలో బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఏప్రిల్ 6 న ఘనంగా జరుపుకోవాలని అదేవిధంగా ప్రతి బీజేపీ కార్యకర్త ఇంటిపైన భారతీయ జనతా పార్టీ జెండాను విధిగా కట్టాలని ఈ కార్యక్రమాన్ని ఒక పండుగ వాతావరణంలో జరుపుకోవాలని మరియూ రేగొండ మండల కేంద్రంలో ఉదయం 9:00 గంటలకు భారత్ పెట్రోల్ బంక్ దగ్గర జరిగే పార్టీ ఆవిర్భావ వేడుకల్లో బిజెపి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు భూత్ అధ్యక్షులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనగలరు.

# బల్దియా ఖాయ పియా చల్దీయా అన్నట్లు ఉంది...

- కుక్కలను పట్టే విషయంలో తూ తూ మంత్రంగా భువనగిరి మున్సిపల్ తీరు.
- కుక్కలను పట్టడానికి కేటాయించిన 10 లక్షలు ఉన్నాయా..లేవా..?



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04:** గత 10 రోజుల క్రితం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పురపాలక సంఘం పరిధిలోని 32 వార్డు తారక రామ్ నగర్ లో ప్రియాంష్ అనే 4 ఏళ్ల బాలుడినిపై వీధి కుక్కలు దాడి చేసి కను గుడ్డు ను పీకేసిన విషయంలో ప్రజల నుండి తీవ్రమైన విమర్శలు రావడంతో కేవలం మూడు , నాలుగు వార్డులలో కుక్కలను పట్టించి చేతులు దులుపు కున్న మున్సిపల్ అధికారులు. మిగతా వార్డు లలో ఉన్న వారు ప్రజలు కారా..? వారి ప్రాణాలు ప్రాణాలు కావా..? మళ్ళీ ఎవరినైనా కరిస్తేనే హడావిడి చేస్తారా..? మరి కుక్కలను పట్టడం కొరకు కేటాయించిన 10 లక్షలు అప్పుడే అయిపోయాయా..? లేక మిగితా వార్డు ప్రజలు టాక్స్ లు కట్టడం లేదా..? ఇప్పటి కైనా మున్సిపల్ అధికారులు కళ్ళు తెరచి భువనగిరి పులపారక సంఘం పరిధిలో ఉన్న మొత్తం కుక్కలను పట్టే కార్యక్రమం చేపట్టాలని భువనగిరి పట్టణ మిగత వార్డుల ప్రజలు కోరుతున్నారు.

# ఇందుకూరుపేట, ఇందుకూరులో ఘనంగా అన్నసమారాధన





**ప్రజావాణి ప్రతినిధి దేవి పట్నం :** మండల పరిధిలోని ఇందుకూరుపేట మరియు ఇందుకూరు గ్రామాల్లో శనివారం భక్తిశ్రద్ధల నడుమ అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక రామాలయాల వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. శనివారం కావడంతో రామాలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణాల్లో భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. పరిసర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ అన్నసమారాధనలో భక్తులందరికీ తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షు లు గోళ్ళ చంటిబాబు మాట్లాడుతూ.. ప్రతి ఏటా ఇక్కడ ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషదాయకమని కొనియాడారు. ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు, క్లస్టర్ ఇంచార్జ్ ముచ్చు వీర వెంకట సత్యనారాయణ, మాజీ మండల అధ్యక్షులు తైలం గంగాధర్, రైతు కార్యదర్శి ఈరేటి బ్రహ్మాజీ, సీనియర్ నాయకులు రేలంగి రాంబాబు, కందికొండ గౌరీ, భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# ప్రేమ సేవల పరమార్థమే సత్య సాయి మార్గం



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 4:** సత్య సాయిబాబా బోధించిన బోధనలను అనుసరించి, ప్రతి వ్యక్తి మోక్షాన్ని సాధించవచ్చునని సత్య సాయిబాబా మిర్యాలగూడ సాయి సేవా సమితి కన్వీనర్ ఎష్ట ఆదినారాయణ అన్నారు. సాయిబాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా నూరు గ్రామాలలో నూరు భజనలు చేయాలని సంకల్పించుకున్నామని అందులో భాగంగా ఈ రోజు గరిడేపల్లి మండలంలోని గానుగబండ గ్రామం లోని రామాలయం వద్ద 45 వ భజన కార్యక్రమం చేయటం జరిగిందని అన్నారు . ఈ భజన కార్యక్రమం లో మిర్యాలగూడ సత్య సాయిబాబా భజన బృందం తో పాటు గానుగబండ గ్రామ సత్యసాయి భక్తులు, సత్యసాయి కీర్తనలు ఆలాపన చేశారు. ఈ సందర్భంగా వారు, హాజరైన భక్తులు మాట్లాడుతూ సత్య సాయి బోధనలు అమోఘమైనవని, వారు ప్రజలందరూ ప్రేమతో ఉండాలని సేవా గుణం కలిగి ఉండాలని, ఆ మార్గం ద్వారానే మోక్ష ప్రాప్తిని పొందాలని వారు భక్తులకు ఉపదేశించినారని, వారి మార్గాన్ని అనుసరించడం ద్వారా, బాబా గారు ఇచ్చిన ఉపదేశాలను పాటించి సత్యమార్గం ద్వారా పయనించాలని వారు కోరారు. సత్యసాయి బోధనలు ఆచరణీయమైనవి కావుననే ఈరోజున కూడా వారు భౌతికంగా మన మధ్య లేకున్నా ప్రపంచ వ్యాప్తంగా వారి బోధనలు ప్రజల అనుసరిస్తున్నారని వారు అన్నారు. అనంతరం పంగ శ్రావణి ఆధ్వర్యంలో చెక్క భజన వేసినారు. ఈ భజన కార్యక్రమం లో మిర్యాలగూడ సాయి భక్తులు రఘు ,రేవతి , వేణు బాబు మరియు గానుగబండ గ్రామ సాయి భక్తులు మాజీ ఎంపిటిసి పోకల వెంకమ్మ, గుర్రం జయమ్మ, గోధుమల ఈశ్వరమ్మ, కట్ట ఝాన్సీ, షేక్ హిమాంబి, పంగా శ్రావణి, సత్యవతి, అనిత, జానపాటి సైదులు, , జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నాయిని చెరువు సుందరీకరణ కోసం అధికారులతో కలిసి సందర్శించిన

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్





**జమ్మికుంట ఏప్రిల్ 4( ప్రజావాణి):** జమ్మికుంట పట్టణ పరిధిలోని నాయిని చెరువు సుందరీకరణ కోసం అధికారులతో కలిసి సందర్శించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆడపడుచులు జరుపుకునే బతుకమ్మ పండుగ తొమ్మిది రోజులు ఆడుకొని సద్దుల బతుకమ్మ చివరి రోజున నాయిని చెరువు వద్ద జరుపుకున్న తర్వాత పువ్వులను చెరువులో వేయడం కోసం బతుకమ్మ ఘాట్ ప్రస్తుత ఆరోగ్య రీత్యా ప్రతి ఒక్కరు వాకింగ్ చేయడం కోసం సింథటిక్ ట్రాక్ పనులను ప్రారంభించడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పోనగంటి విష్ణు బిట్ల తిరుపతిఏఈ వికాస్ తదితరులు పాల్గొన్నార

# యువత స్వయం ఉపాధి దిశగా ముందుకు రావాలి ఎమ్మెల్యే జీఎస్సార్...



**భూపాలపల్లి టౌన్ 4 ఏప్రిల్ 2026:** (ప్రజావాణి):=ఈరోజు శనివారం భూపాలపల్లి పట్టణంలో బొల్లేపల్లి సతీష్ కుమార్ గౌడ్ చెందిన ఎస్ఎల్ఎన్ డిజిటల్ ప్రింటింగ్ ఫ్లెక్స్ సంస్థను భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు లి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆధునిక సాంకేతికతతో ముందుకు వస్తున్న డిజిటల్ ప్రింటింగ్ రంగం యువతకు మంచి ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని తెలిపారు. కొత్త వ్యాపారాలను ప్రోత్సహించడం ద్వారా ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. స్థానిక యువత స్వయం ఉపాధి దిశగా ముందుకు రావాలని, ఇలాంటి సంస్థలు మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వ్యాపారాన్ని ప్రారంభించిన నిర్వాహకులకు అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో మరింత విజయాలు సాధించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ శ్రీ బుర్ర కొమురయ్య గౌడ్ ,వైస్ చైర్మన్ శ్రీ అంబాల శ్రీనివాస్ గారు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, వ్యాపారవేత్తలు, యువకులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అడవిదేవులపల్లి.దమరచర్ల మండలాల నామినేట్ పదవులను ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయిశీచాలి



**అడవిదేవులపల్లి మేజర్ న్యూస్** ఈ రోజు నాగార్జున సాగర్ లోని విజయ్ విహార్ గెస్ట్ హౌస్ లో మాజీ మంత్రి వర్యులు కుందురు జానారెడ్డి మరియు జై వీర్ రెడ్డి మరియు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ నీ కలిసి దామరచర్ల మండలం మరియు అడవి దేవులపల్లి మండలం లోని మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల పదవులను లను ఎస్సి సామజిక వర్గానికి కేటాయించాలని కోరటం జరిగిందిఈ విషయం పై స్పందించి న మాజీ జూనా నేత కుందూరు జానారెడ్డి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కీ రికమండేషన్ చేసి వీరి పేర్లను పరిశీలంచాలి కోరడమైనది ఈ కార్యక్రమం లో ఎస్సిసెల్ జిల్లా నాయకులు కొమ్ము దాసు దమరచర్ల మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆకారపు గోపాల్ తేట్టేకుంట సర్పంచ్ చామంతి వసంత్ కుమార్ తిమ్మాపూరమం మండల నాయకులు కోట ఈశ్వర్ అడవిదేవులపల్లి మండల కాంగ్రెస్ నాయకులు బొజ్జ అనొక్ అడవిదేవులపల్లి మండల మాజీ యూత్ ప్రెసిడెంట్ కలకొండ హరీష్ లు పాల్గొన్నారు

# సుల్తాన్ చాంద్ ట్రస్ట్ న్యూ ఢిల్లీ 1,20,000 రూపాయల విలువగల పుస్తకాలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల కి వితరణ

- ప్రిన్సిపల్ డాక్టర్ బి రమేష్



**జమ్మికుంట ఏప్రిల్ 4( ప్రజావాణి):**సుల్తాన్ చాంద్ ట్రస్టు న్యూఢిల్లీ వారు ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల జమ్మికుంటకు 1,20,000 రూపాయల విలువగల సైన్స్, ఆర్ట్స్, కామర్స్, పరిశోధన సామాజిక శాస్త్రాల కు సంబంధించిన రిఫరెన్స్ పుస్తకాలను బహుకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ బి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు కళాశాల గ్రంథాలయంలో ఎక్కువ సమయాన్ని గడిపి ఇట్టి పుస్తకాలను అధ్యయనం చేయాలని తెలిపారు. సుల్తాన్ చాంద్ ట్రస్ట్ వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ ఓ కుమార్, అకాడమిక్ సమన్వయకర్త డాక్టర్ కే రాజేంద్రశీ ఇన్చార్జి లైబ్రేరియన్ మమత అధ్యాపకులు డాక్టర్ గణేష్ కిరణ్ కుమార్ ఉమా కిరణ డాక్టర్ రవి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ శ్రీనివాస్ అనూష విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్త నందికొండ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ మద్దతు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అధ్వర్యంలో BRS లో చేరిక..



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఏప్రిల్ 04:** మిర్యాలగూడ నియోజకవర్గంలోని కొత్త నందికొండ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి రోజురోజుకూ ప్రజా మద్దతు పెరుగుతోంది. గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాటం మల్లికార్జున మరియు మధు రాథోడ్ ఆధ్వర్యంలో ఈరోజు కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 20 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు ,తిప్పన విజయసింహ రెడ్డి సమక్షంలో వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు పట్ల ఆకర్షితులై, మరల అదే ప్రభుత్వం రావాలని కోరుకుంటూ ఈ కుటుంబాలు స్వచ్ఛందంగా పార్టీలో చేరినట్లు నాయకులు తెలిపారు.పార్టీలో చేరిన వారు రమావత్ రమేష్,రమావత్ సత్యం,రామావత్ మైగ్య,రామావత్ శివ,రామావత్ రవి,హనుమంతు, రామావత్ నాగ,రామావత్ రాజశేఖర్ తదితరులు ఉన్నారు..ఈ కార్యక్రమం లో మాజీ వీపీ ధనావత్ బాలాజీ నాయక్, మాజీ జెడ్పిటిసి అంగోతు హతిరాం నాయక్, దున్నిగాల అంజయ్య,ముత్యాల

# బెజ్జంకిలో ఘనంగా లక్ష్మీ నారసింహుడి బ్రహ్మోత్సవాలు

- శకటోత్సవంలో ఎద్దులబండిపై పోలీసుల సవారి వైరల్



**బెజ్జంకి, ఏప్రిల్ 4(ప్రజావాణి ):**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించ బడ్డాయి.ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించిన శకటోత్సవంలో ఎద్దుల బండ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ యొక్క ఉత్సవంలో భాగంగా సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను స్వయంగా ఎద్దుల బండిపై సవారి చేయడం రైతులను,భక్తులను ఆకట్టుకుంది.సీఐ శ్రీను సవారి చేసిన ఎద్దుల బండిపై బెజ్జంకి ఎస్సై సౌజన్య,కానిస్టేబుల్ కోడిసెల శ్రీనివాస్ లు ఉన్న వీడియో మండల వ్యాప్తంగా షోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్ గా నిలిచింది.కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని తెచ్చింది.పోలీసు అధికారులు భక్తులతో కలిసి ఉత్సవాల్లో పాల్గొనడం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.శఖటోత్సవంలో రైతులు, భక్తులతో కలిసి పోలీసులు పాల్గొన్న తీరు అందరినీ ఆకట్టుకుంది.ఇలాంటి కార్యక్రమాల్లో పోలీసుల భాగస్వామ్యం ప్రజలతో వారి సాన్నిహిత్యాన్ని మరింత పెంచుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# నల్లవెల్లి గ్రామానికి చెందిన గుండ్ల సాయిలు గడ్డి మందు తాగడంతో



**నిజామాబాద్ స్టాప్ రిపోర్టర్, నల్లవెల్లి, ఏప్రిల్ 4 ( ప్రజావాణి):**నల్లవెల్లి గ్రామానికి చెందిన గుండ్ల సాయిలు గుడిసెలో కొన్ని సంవత్సరాలుగా నివసిస్తూ అనేక కష్టాలు అనుభవిస్తూ తన జీవితం కొనసాగించాడు ఇందిరమ్మ ఇల్లు రావడంతో సెక్రెటరీ గారి అనుమతితో వారి ఆధ్వర్యంలో చుట్టుపక్కల వారి సమక్షంలో ఇల్లు నిర్మాణం మొదలుపెట్టి స్లాబ్ వరకు వచ్చింది ఇప్పుడు సడన్ గా సెంట్రింగ్ కొట్టనివ్వక చాలా ఇబ్బందులు గురి చేయడంతో సెక్రటరీ గారి సమక్షంలో మాట్లాడడం జరిగింది దానికి వారు ఒప్పుకోకపోవడంతో పెద్దల సమక్షంలో మాట్లాడడం జరిగిన ఒప్పుకోలేదు ఇంతకాలం అభ్యంతర పరచనిది ఇప్పుడు అభ్యంతర పరచడానికి గల కారణాలు ఎవిడెన్స్ లు చూపకుండా తన పనులు నిలిపివేయడంతో మనస్థాపానికి గురై సొంతిల్లు కల నెరవేరలేదని సాయిలు గడ్డి మందు తాగడంతో వెంటనే స్థానికులు ధరణి శ్రీ హాస్పిటల్ లో చేర్పించడం జరిగింది. ఇకనైనా గ్రామస్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు స్పందించి పరిష్కరించి సహకరించగలరు

# తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి ఇంత దుర్మార్గం

- తీవ్రంగా ఖండిస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట ఏప్రిల్ 4 (ప్రజావాణి):**ప్రతిపక్ష నేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన రాష్ట్రంలో క్షీణిస్తున్న శాంతిభద్రతలకు నిదర్శనమని ఆయన అన్నారుతెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడైన కేసీఆర్ కార్యాలయంపై దాడి చేయడం అంటే తెలంగాణ ప్రజల గౌరవంపై దాడి చేసినట్టేనని కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను ప్రజలు ఎప్పటికీ సహించరని హెచ్చరించారుప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నేత కార్యాలయంపై దాడి జరగడం అత్యంత ఆందోళనకరమని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని విమర్శించారుఅధికార అహంకారంతో కాంగ్రెస్ నాయకులు హద్దులు దాటుతున్నారనిమండిపడ్డారుప్రజల సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను భయపెట్టేందుకు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని కౌశిక్ రెడ్డి ఆరోపించారురాష్ట్రంలో ప్రజా ప్రతినిధులకే రక్షణ లేకపోతే సాధారణ ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారుపోలీసు యంత్రాంగం తక్షణమే స్పందించి దాడికి పాల్పడిన వారిని గుర్తించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారికి ప్రభుత్వం అండగా నిలిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాదంలో పడుతుందనిహెచ్చరించారుబీఆర్ఎస్ పార్టీపై ఎలాంటి అణచివేతలు చేసినా వెనక్కి తగ్గబోమని, ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారుఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారుప్రతిపక్షాలపై దాడులు ఆపాలి తెలంగాణ గౌరవాన్ని కాపాడాల

# పెద్ద పులిని ఫారెస్ట్ అధికారులు తక్షణమే బంధించాలి

- ఏపీ ఆదివాసీ జేసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్.
- పెద్ద పులి భయంతో రోజువారి కూలి పనులు కోల్పోతున్న 6000 మంది ప్రజలు.
- వేసవి కాలం కావడంతో పశువులకు మేత లేక ఇబ్బందులు పడుతున్న 2000 వేల పశువులు.
- పులి భయంతో పనులు లేకుండా ఉన్న కూలీలకు రోజువారి వేతనాలు ప్రభుత్వం తక్షణమే చెల్లించాలి
- పశువులకు గడ్డి గ్రాసం,దాన, త్రాగునీరు పశువుల పెంపకం దారులకు ఉచితంగా ప్రభుత్వం పంపిణీ చేయాలి.





**ప్రజావాణి ప్రతినిధి దేవీపట్నం, ఏప్రియల్ 4.**ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ...పోలవరం జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,దేవీ పట్నం మండల పరిధిలోని పూడిపల్లి,శరభ వరం,ఇందుకూరుపేట,దేవారం గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న రామదుర్గం కొండలలో పెద్దపులి సంచరిస్తున్నట్టు ఫారెస్ట్ అధికారులు జియో ట్రాకింగ్ ద్వారా నిర్ధారించి ప్రజలకు అప్రమత్తత చేస్తు పెద్దపులి పేరుతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.ప్రస్తుతం వేసవి కాలం కావడంతో ప్రతిరోజు జీడి మామిడి తోటలోకి ప్రజలు జీడి పిక్కలు,మామిడి కాయలు సేకరించడానికి తోటల్లోకి వెళ్లాలంటే భయపడుతున్నారు.అలాగే వేసవి కాలం కావడంతో ఆవులు,గేదెలు,మేకలు,గొర్రెలు పశువులు కలిగిన రైతులు పశువులకు మేపులు లేక పశువులు త్రాగేందుకు నీళ్ళు లేక తీవ్ర ఇబ్బందులు పడుతుంటే మరోవైపు ఫారెస్ట్ అధికారులు పెద్దపులి పేరు చెప్పి భయాందోళనకు గురి చేస్తున్నారు.కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి పెద్దపులిని బంధించి "జూ" కి తీసుకెళ్లాలని లేనిపక్షంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రోజువారి కూలి పనులు కోల్పోతున్న సుమారు 6000 మంది ప్రజలందరికీ తక్షణమే కూలి వేతనాలు చెల్లించాలి.అలాగే వేసవి కాలం కావడంతో పశువులకు పశుగ్రాసం,దాన మరియు తాగునీరు తక్షణమే ఉచితంగా అందించాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రోజువారి కూలీలు మరియు పశువుల పెంపకం దారులతో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చోడి శ్రీను వాసు దొర,తెల్లం నూకన్న దొర, సత్తి శ్రీను వాసు రెడ్డి,తెల్లం వెంకన్న దొర మొదలైన వారు పాల్గొన్నారు.

# గోవిందపురం ప్రభుత్వ కాలేజీలో ఇంటర్ విద్యార్థులు జూనియర్ కళాశాల లో జాయిన్ చేస్తే సరైన విద్య అందిస్తాము

- పూండిలోని పలుగ్రామాల్లో పర్యటించి విద్యార్థులను కాలేజీలో చేరాలని పిలుపు ఇచ్చిన ప్రిన్సిపల్ వెంకట మోహన్







**పలాస ప్రజావాణి ప్రతినిధి :**శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం లోని వజ్రపు కొత్తూరు మండలం పూండి లోనీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు చేరాలని కోరుతూ ప్రిన్సిపల్ బి వెంకట రమణ విద్యార్థుల తల్లి తల్లిదండ్రులు కోరారు.ఇక్కడ పదవతరగతి వరకు చదివి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ కాలేజీలో చేరాలని పిలుపు ఇచ్చారు..శనివారం వజ్రపుకొత్తూరు మండలం ఉద్దానం కుర్మానాథపురం, హరిదాసుపురం, ఆనందపురం, బోరుభద్ర, పి. వి పురం, కొల్లివలస, మర్లపాడు, పెద్ద మురహరిపురం గ్రామాల్లో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఇంటి ఇంటికి వెళ్లి ఇంటర్లో ప్రభుత్వ కళాశాల జాయిన్ అవ్వాలని అవగాహన పరిచారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం నుండి అన్ని సౌకర్యాలు కలిపిస్తున్నారని,ఎంసెట్, నీట్ మెటీరియల్, టెక్స్ట్ లు,నోటుబుక్స్ అందిస్తున్నరాన్నారు.సంకల్ప టైం టేబుల్ ప్రకారం తరగతులు, స్లిప్ టెస్ట్ లు.. వారంతపు పరీక్ష లు నిర్వహిస్తున్నామని అన్నారు.జంతు, వృక్ష, బౌతిక, రసాయన సబ్జెక్ట్ పై ప్రయోగాలు పై శిక్షన ఇస్తున్నామన్నారు.డొక్కా సీతమ్మ మధ్యాహ్నం విద్యార్థులకు ఉంటుందని అన్నారు. ఎంసెట్, నీట్ జేఈ ఈ మెయిన్స్ పై శిక్షణ మరియు టెస్ట్ లు నిర్వహిస్తామని అన్నారు.పదో తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోని జాయిన్ అవ్వాలని కోరారు. ఆయనతో పాటు ఏజీఎం కేశవ మరియు అధ్యాపకులు పాల్గున్నారు.

# ఈనెల 20 నుంచి ప్రసంగి డ్యాన్స్ స్టూడియోలో సమ్మర్ క్యాంపును ప్రారంభించనున్నారు

- ప్రసంగి డ్యాన్స్ స్టూడియో లో సమ్మర్ క్యాంప్
- అందుబాటులో లిమిటెడ్ సీట్లు మాత్రమే
- ఈ నెల 20 నుంచి క్లాసెస్.మాస్టర్ ప్రసంగి వెల్లడి



**జమ్మికుంట ఏప్రిల్ 4 (ప్రజావాణి):** డ్యాన్స్అండ్. ఫిట్.నెస్. మీకలనా అయితే ఆ కలను మీరు చక్కగా ఈ సమ్మర్ హాలి డేస్ లో సాకారం చేసుకోవచ్చు. జమ్మికుంట పట్టణంలోని ప్రసంగి డ్యాన్స్ స్టూడియో ఫిట్ నెస్ సెంటర్ సహకారంతో మీరు డ్యాన్స్ లో రాణించవచ్చు. జమ్మికుంట పట్టణ మండల పరిసర ప్రాంత ప్రజలుపిల్లలతో పాటు పెద్దలకు కూడా ప్రసంగి డాన్స్ స్టూడియో లో క్లాసెస్ నిర్వహించనున్నారు. ఈనెల 20 నుంచి ప్రసంగి డ్యాన్స్ స్టూడియోలో సమ్మర్ క్యాంపును ప్రారంభించనున్నారు లిమిటెడ్ సీట్లు మాత్రమే డాన్స్ స్టూడియోలో అందుబాటులో ఉన్నాయ నీ ఆసక్తి గలవారు స్టూడియోను సంప్రదించవచ్చునీ స్టూడియో ప్రొప్రైటర్ శ్రీలత తెలిపారుసమ్మర్ క్యాంపు తో పాటు రెగ్యులర్ గ్లాసెస్ కూడాఉంటాయనిజుంబాడ్యాన్స్ కూడానేర్పించ నునట్టు వెల్లడించారు వెస్ట్రన్ క్లాసికల్ ఫోక్ బ్రేక్ ఫ్రీ స్టైల్ సినీ లిరికల్ డాన్స్ స్టైల్స్ తో పాటు కరాటే సెల్ఫ్ డిఫెన్స్ క్లాసెస్, టెక్నిక్స్ కూడా నేర్పిస్తామని తెలిపారు బర్త్డే పార్టీస్ వార్షికోత్సవాలు సంగీత్ ఫేర్వెల్ పార్టీస్ తో పాటు అన్ని రకాల ఈవెంట్స్ కి డ్యాన్స్ నేర్పించనున్నట్టు స్పష్టం చేశారు స్టేట్ నేషనల్ డాన్స్ పోటీలలో చాంపియన్ అవార్డ్స్ తీసుకున్న విద్యార్థులు, పలువురు ప్రసంగి డాన్స్ స్టూడియో లో డాన్స్ నేర్చుకున్న వారు ఉన్నారని ప్రముఖ డాన్స్ మాస్టర్ కొరియోగ్రాఫర్ మాస్టర్ ప్రసంగి తెలిపారు. మరిన్ని వివరాలకు 9573551643,9573831643 ఫోన్ నంబర్ల ను సంప్రదించవచ్చు.

# బెజ్జంకి లక్ష్మీనరసింహ స్వామి జాతర విజయవంతం



**బెజ్జంకి,ఏప్రిల్ 4(ప్రజావాణి ):**సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని ఏకశిల కొండపై వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా, విజయవంతంగా నిర్వహించబడ్డాయి. జాతర సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సిద్ధిపేట రూరల్ సీఐ శ్రీను, బెజ్జంకి ఎస్సై సౌజన్య ఆధ్వర్యంలో పలు పోలీస్ స్టేషన్లకు చెందిన సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసులు తీసుకున్న సమర్థ చర్యల వల్ల జాతర ప్రశాంతంగా కొనసాగి విజయవంతంగా ముగిసింది.

# పలాస,కాశీబుగ్గ జంటపట్టణాల్లో పరిశుభ్రతే లక్ష్యంగా కృషి చేస్తున్నా?

- పరిసరాలు పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్య సంరక్షణ జరుగుతుంది..
- ఎమ్మెల్యే గౌతు శిరీష

**పలాస ప్రజావాణి ప్రతినిధి :**పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో నీ ప్రజలు పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్య సంరక్షణ జరుగుతుంది అని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. ఈ మేరకు పట్టణంలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరిచి, ప్రతి ఇంటినీ పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యమని నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీష అన్నారు. మున్సిపల్ కార్యాలయం వేదికగా మెప్మా మెప్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ, తడి మరియు పొడి చెత్తను వేరుచేసి, సేంద్రియ ఎరువుగా మార్చడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని పిలుపునిచ్చారు. అనంతరం, మెప్మా రిసోర్స్ పర్సన్‌లకు ఆర్ పి ఎస్ ఆమె చేతుల మీదుగా కంపోస్టు కిట్లను అందజేశారు. ఈ కిట్లను సరైన పద్ధతిలో ఉపయోగించి, ఎరువును తయారుచేసే విధానాన్ని వీడియో తీసి వాట్సాప్ గ్రూపులలో పంచుకోవాలని సూచించారు. దీనివల్ల ఇతరులకు కూడా అవగాహన కలుగుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం, పట్టణంలో చెత్త సేకరణను సులభతరం చేసేందుకు ఏర్పాటు చేసిన "చెత్తను స్వీకరించే తోపుడు బండ్లు"ను ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అలాగే, వేసవిలో నీటి ఎద్దడిని నివారించేందుకు, ఇతర అవసరాల నిమిత్తం ఏర్పాటు చేసిన నూతన నీటి ట్యాంకర్లు, ట్రాక్టర్లను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది, పలువురు నాయకులు, కార్యకర్తలు, మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.











# వేసవిలో ప్రజలు కోసము చలివేంద్ర, మజ్జిగ అందించే కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే గౌతు శిరీష

- ఇటు అభివృద్ధి,అటు వేసవిలో ప్రజలకోసం చలివేంద్రాలు , మజ్జిగ అందించే కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే శిరీష

**పలాస ప్రజావాణి ప్రతినిధి :**పలాస నియోజకవర్గంలో ఎమ్మెల్యే గౌతు శిరీష నిత్యం ప్రజల సంక్షేమ కోసము కృషి చేస్తున్న విషయం తెలిసిందే..ఇందులో భాగంగా పలాస నియోజకవర్గం లో వేసవి కాలం లో ప్రజలు తాగు నీరు అలాగే మజ్జిగ అందించే కేంద్రాలు ప్రారంభించారు.నియోజకవర్గ ప్రజల సంక్షేమం, పట్టణ అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీష పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. శనివారం ఒక్కరోజే పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో వేసవి తాపాన్ని తీర్చే చలివేంద్రం నుండి, పారిశుధ్య నిర్వహణ, పౌష్టికాహారం అందించే బండ్ల వరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలను ఆమె ప్రారంభించారు.మజ్జిగ పంపిణీతో చలివేంద్రం ప్రారంభం ముందుగా, కాశీబుగ్గ పాత బస్టాండ్ వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే శిరీష ప్రారంభించారు. వేసవిలో ప్రయాణికులు, పాదచారుల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె స్వయంగా ప్రజలకు, కార్యకర్తలకు మజ్జిగ పంపిణీ చేశారు. పౌష్టికాహార బండ్లకు శ్రీకారము చుట్టారు అక్కడి నుండి కాంప్లెక్స్ ఎదురుగా మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "పోషకాహార తోపుడు బండ్ల"ను ఆమె రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడి రిసోర్స్ పర్సన్లు ఆర్ పి ఎస్ మెప్మా సిబ్బందితో మాట్లాడి, ఈ కార్యక్రమం ఉద్దేశ్యాలను, అందించే ఆహార వివరాలను అడిగి



తెలుసుకున్నారు. పట్టణ పరిశుభ్రతే లక్ష్యంగా పలు కార్యక్రమాలు,అనంతరం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. మెప్మా ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా రిసోర్స్ పర్సన్‌లకు కంపోస్టు కిట్లను





అందజేశారు. తడి చెత్తతో సేంద్రియ ఎరువును తయారుచేసే పద్ధతిని ప్రోత్సహించాలని, దీనిపై అవగాహన వీడియోలను వాట్సాప్ గ్రూపులలో పంచుకోవాలని ఆమె సూచించారు. అనంతరం, చెత్త సేకరణ కోసం ఉద్దేశించిన "తోపుడు బండ్లు", నీటి ట్యాంకర్లు, మరియు ట్రాక్టర్లను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీష గారితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ మరియు మెప్మా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనసూయమ్మ జీవితం అందరికీ ఆదర్శం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి

**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 4:**తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఈ ప్రాంత సిపిఎం ఉద్యమ కెరటం మేదరమెట్ల అనసూయమ్మ జీవితం అందరికీ ఆదర్శమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో శనివారం మండల సిపిఎం కార్యదర్శి షేక్ యాకూబ్ అధ్యక్షతన జరిగిన అనసూయమ్మ సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమంలో తనదైన శైలిలో మహిళా నాయకురాలుగా పేదల పక్షాన నిలబడి పోరాట పటిమను ప్రదర్శించిన అనసూయమ్మ నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తారని తెలిపారు. ధనిక కుటుంబంలో పుట్టినప్పటికీ తన భర్త కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు కావడంతో ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆయన వెన్నంటి నిలిచి పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం జరిగిన ఉద్యమ పోరాటంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. తెలంగాణలో నైజాం, రజాకార్ల రాచరిక పాలన కొనసాగుతున్న సమయంలో అనసూయమ్మ మహిళా అయినప్పటికీ తన భర్త చూపిన బాటలో నిలిచి అన్యాయాలను, అక్రమాలను ఎదిరించి పోరాడిన వ్యక్తిగా



గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. భర్త సీతారామయ్య కు వెంట ఉంటూ ఎన్ని కష్టాలు వచ్చినా ఆ కాలంలో వచ్చిన నిర్బంధాలను తట్టుకొని ఇల్లు వదిలి, గ్రామం వదిలి పోలీసు నిర్బంధాలను తప్పించుకొని ఇతర జిల్లాలకు వలస పోయి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉద్యమానికి ఊపిరి పోసిందని ఆయన గుర్తు చేశారు. అనసూయమ్మ పోరాటాలను, త్యాగాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని ఆయన కోరారు. రాష్ట్ర సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యురాలు, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ తీవ్ర నిర్బంధ రోజుల్లో కూడా ఎన్నోసార్లు పోలీసులు, మిలటరీ ఇంటిని దోపిడీ చేసినప్పటికీ మొక్కవోని దీక్షతో ఉద్యమం కోసం నిలబడ్డ మహోన్నతమైన మహిళా శక్తి అనసూయమ్మ అని ఆమె కొనియాడారు. మొదట అనసూయమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మది వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు పోటు లక్ష్మయ్య గారు సిపిఐ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యల్లావల రాములు మాజీ సర్పంచ్ మేకల నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు అరుణ జిల్లా కమిటీ సభ్యులు అనంత ప్రకాష్ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట రెడ్డి కొదమగుండ్ల నగేష్ ఎస్ కే సైదా ముత్యాలు సీనియర్ నాయకులు మేదరమట్ల వెంకటేశ్వరరావు చిలుకూరు మండల కార్యదర్శి రాములు హుజూర్నగర్ మండల కార్యదర్శి పి హుస్సేన్ సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య యానాల సోమయ్య అంబటి బిక్షం శాఖ కార్యదర్శి యానాల బిక్షమయ్య మాజీ ఎంపీటీసీ సుశీల బోయిళ్ల అర్జున్ దోసపాటి బిక్షం సుధాకర్ రాయిరాల శ్రీనివాస్ వేమగాని వెంకటేశ్వర్లు సారెడ్డి సైదిరెడ్డి పాల్గొన్నారు

## రామకృష్ణపురం గ్రామము లోపోలీస్ అవగాహ సదస్సు జరిగింది ..

**పలాస ప్రజావాణి ప్రతినిధి :**పలాస మండలము రామకృష్ణ పురం గ్రామంలో కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఆర్ నరసింహమూర్తి ఆధ్వర్యములో అవగాహన సదస్సు జరిగింది. శని వారం నా సిబ్బంది తో కలిసి పలాస మండలంలోని రామకృష్ణపురం సందర్శించి, గ్రామ జంక్షన్లో గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి నారీ శక్తి గురించి, కొత్త చట్టాల గురించి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా అవగాహన కల్పించి, గ్రామంలో దేవాలయాలు, మసీదులు, చర్చ్ లు ఏమైనా ఉంటే వాటికి సీసీ కెమెరాలు అమర్చమని, అదేవిధంగా గ్రామంలో ఏమైనా పండుగలు గాని, ఉత్సవాలుగాని జరిగినప్పుడు పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వమని తెలియచేయయడం జరిగింది. అదేవిధంగా సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు, బెట్టింగ్, పేకాట, గంజాయి, నాటు సారా అక్రమ రవాణా మరియు అమ్మకం గురించి అవగాహన కల్పించి, బాల్యవివాహాలు, మహిళలపై జరుగు నేరాలు, 112 కాల్ ఉపయోగం, మొదలైన వాటి గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మహిళలు యువకులు పాల్గొన్నారు.



# పైపుడ్ నేచురల్ గ్యాస్ అమలు పై సమీక్ష...

- పైపులైన్ ఎలాంటి అంత రాయం లేకుండా జరగాలి.
- పనులు వేగవంతంగా పూర్తి చేయాలి.
- సంబంధిత అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04:**యాదాద్రి భువనగిరి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంక రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో పైపుడ్ నేచురల్ గ్యాస్ పి.ఎన్.జీ అమలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గృహ వినియోగదారులకు పి.ఎన్.జీ సరఫరా కోసం పైపులైన్ వేయడం సజావుగా , ఎలాంటి అంతరాయం లేకుండా జరిగేలా అవసరమైన సూచనలు జారీ చేశారు. పనులు వేగవంతంగా పూర్తి చేయడానికి సంబంధిత శాఖల మధ్య సమన్వయం కలిగి పనిచేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసు కోవాలని , నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ పనులను సమయానికి పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో భువనగిరి రాజస్వ మండలాధికారి , జిల్లా పౌర సరఫారాల అధికారి , తహాశీల్దార్లు , ఏం.పిడి.ఓలు , మున్సిపల్ కమిషనర్ లు , ఏం.పి.ఓ లు , పంచాయతీ సెక్రెటరీ లు పాల్గొనడం జరిగింది.

# ప్రజల ఉపాధి పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే

- కరీంనగర్ గణాంక శాఖ అధికారిగుర్రం శ్రీనివాస్ గౌడ్

**జమ్మికుంటఏప్రిల్ 4 (ప్రజావాణి ):**జాతీయ గణాంక శాఖ 2026వ సంవత్సరానికి గాను ప్రజల ఉపాధి స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహిస్తున్న సర్వేల్లో భాగంగా జమ్మికుంట పట్టణంలో గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్.గౌడ్. సర్వేనిర్వహించారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పట్టణాలు గ్రామాలను ఎంపిక చేసుకుని ప్రజల ఉపాధి స్థితిగతులపై సర్వేలో భాగంగా మొదట సాధారణ వివరాలతో సర్వే చేసిన అనంతరం ట్యాబ్ ద్వారా పట్టణంలోని కొన్ని కుటుంబాలను ఎంపిక చేసి మూడు నెలల పాటు నెలకు ఒకసారి" పూర్తి సర్వే చేసి ప్రత్యేక ట్యాబ్ లో వివరాలు నమోదు చేస్తామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారుతొలి విడతలో కుటుంబ యజమాని పేరు సభ్యులు వారి విద్యా అర్హతల గురించి చదువు మానేసిన ఉన్నత చదువులు వృత్తివిద్య కోర్సులు ఉద్యోగం స్వయం ఉపాధి వివరాలు రోజువారి కూలీ అయితే వారంలో ఏ పని చేశారో ఎన్ని గంటలు పని చేశారో ఎంత వేతనం పొందారో వివరాలతో పాటు మహిళలు స్వయం ఉపాధి పొందే వాళ్ళు అయితే వారి ఆదాయ వివరాలను కూడా నమోదు చేసుకుంటామని ఆయన పేర్కొన్నారుఈ కార్యక్రమంలోమున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డిఎంపీ ఎస్ఓ రమేష్,మున్సిపల్ వార్డ్ ఆఫీసర్స్ కుమారస్వామి, మున్సిపల్ మెప్మా సెక్షన్ సిబ్బంది ఆర్పీలు శ్రీదేవి, సరిత ,మున్సిపల్ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# మహనీయుల జయంతులను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

- బెజ్జంకి మండలంలో మహనీయుల జయంతుల నిర్వహణకు వినతి



**బెజ్జంకి,ఏప్రిల్ 4(ప్రజావాణి):**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో శనివారం మండల ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీకాంత్ అధికారికి వినతి పత్రం సమర్పించారు.ఏప్రిల్ నెలలో జరగనున్న మహనీయుల జయంతులను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వారు కోరారు.ఈ సందర్భంగా ఏప్రిల్ 5న డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి, ఏప్రిల్ 11న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి, ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి, తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత సాకలి ఐలమ్మ జయంతులను ఘనంగా నిర్వహించాలని వినతిలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు దీటి బల్ నర్సు, ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షులు వడ్లూరి పర్శరాములు, స్వేరో సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షులు ఉప్పులేటి బాబు, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు బోనగిరి శ్రీనివాస్, ఎల్. శేఖర్ బాబు, మండల నాయకులు యాల పర్శరాములు,మాసం బాబు తదితరులు పాల్గొన్నారు

# కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు చేసిన దాడి పిరికిపంద చర్య

- తెలంగాణలో గూండాల రాజ్యం నడుస్తుంది
- రాష్ట్రాన్ని పూర్తిగా గూండాల రాజ్యంగా మార్చారు
- సీఎం రేవంత్ రెడ్డి పై శేరిలింగంపల్లి యువ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ ధ్వజం

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 04(మన సమగ్ర ప్రజావాణి):-** ప్రతిపక్ష నాయకుడు,మాజీ ముఖ్యమంత్రి,గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు చేసిన దాడి పై శేరిలింగంపల్లి ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.పిరికిపందల్లా దాడి చేసారని, తీవ్రంగా ఖండిస్తున్నామని వెల్లడించారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ, రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని పూర్తిగా గూండాల రాజ్యంగా మార్చేశారని మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్ష నేత క్యాంపు కార్యాలయంపైనే దాడులు జరుగుతుంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నట్లా? లేనట్లా? అని ప్రశ్నించారు.పోలీసులు చట్టాన్ని కాపాడాల్సింది పోయి కాంగ్రెస్‌కు ప్రైవేట్ సైన్యంలా వ్యవహరించడం దుర్మార్గం అన్నారు.దాడులకు పాల్పడుతున్న మూకలను పోలీసులు ఎందుకు అడ్డుకోవడం లేదని నిలదీశారు.కాంగ్రెస్ సన్నాసుల్లారా,మీ చిల్లర దాడులకు బీఆర్ఎస్ ఏమాత్రం భయపడదు అని హెచ్చరించారు.గ్రామ సభల్లో ఇప్పటికే ప్రజలు మిమ్మల్ని తిడుతున్నారు,మిమ్మల్ని తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయి అన్నారు. ప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలను ధీటుగా ఎదుర్కొంటామని చెప్పారు.ప్రజలే తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా వున్నారు అని ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.



## కోయ శ్రీనివాసరావు మృతదేహానికి నివాళులర్పించిన జిల్లా నాయకులు



**ముదిగొండ ఏప్రిల్ 4 ప్రజావాణి:** ముదిగొండ మండల పరిధిలోని అమ్మపేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు కోయ రాంకిషోర్ సోదరుడు కోయ శ్రీనివాసరావు అనారోగ్యంతో శనివారం ఉదయం మృతి చెందారు. మృతదేహాన్ని వారి స్వగృహం అమ్మపేట లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, ముదిగొండ మాజీ ఎంపీపీ, సామినేని హరిప్రసాద్, బంక మల్లయ్య, సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, మండల శాఖ కార్యదర్శి బట్టు పురుషోత్తం, యంగ్రాపల్లి రవికుమార్, సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి నంబూరి వెంకటేశ్వరరావు, సర్పంచ్ మేకపోతుల భద్రమ్మ వెంకయ్య, మాజీ సర్పంచ్ ఊటుకూరి గోపయ్య, యాలాద్రి , ఊటుకూరి రామారావు,మునగాల గురవయ్య,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి వడ్డెల్లి కిరణ్, ఆదేపు రాధాకృష్ణ ముప్పిడి సర్వయ్య తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## ఆస్తి పన్ను ఏప్రిల్ నెలలో చెల్లించండి 5 పర్సెంట్ రాయితీ పొందండి - డిసీ వాణి






**ఘట్కేసర్ ఏప్రిల్ 4 (ప్రజావాణి) :** మల్కాజ్గిరి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ఘటకేసర్ సర్కిల్ నందు ప్రభుత్వం అందిస్తున్న ఆస్తి పన్నుపై 5% ఎర్లీ బర్డ్ రాయితీ పై అవగాహన సమావేశము నిర్వహించారు. ఘట్కేసర్ మరియు ఎదులాబాద్ డివిజన్లలో గల కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లింపులపై ఈ సమావేశంలో, ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లించే పౌరులకు ప్రభుత్వం అందిస్తున్న 5% ఎర్లీ బర్డ్ రాయితీ గురించి వివరంగా తెలియజేశారు. డిప్యూటీ కమీషనర్ ఎ.వాణి మాట్లాడుతూ, నిర్ణీత గడువు 01/ ఏప్రిల్/2026 నుండి 30/ ఏప్రిల్/2026 లోపు ట్యాక్స్ చెల్లించడం ద్వారా పౌరులు ఈ 5% రాయితీ ప్రయోజనాన్ని పొందవచ్చని తెలిపారు. అలాగే, సమయానికి పన్నులు చెల్లించడం ద్వారా పట్టణ అభివృద్ధికి తోడ్పడవచ్చని అన్నారు మరియు కాలనీ వాసుల తమ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పౌరులు తమ ఆస్తి పన్ను సకాలంలో చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు . వీలైనంత త్వరగా ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని డిప్యూటీ కమిషనర్ వాణి తెలిపారు.కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, తమ కాలనీల్లోని వారికీ ఈ సమాచారం చేరవేసి, అందరూ రాయితీ ప్రయోజనాన్ని పొందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, అసోసియేషన్ సభ్యులు మరియు మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు దగ్ధం..10 వేల ఆర్థిక సాయం...

- మాజీ సర్పంచ్ మనీష్ కు కృతజ్ఞతలు తెలిపిన బాధితులు.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడాయి గూడెం గ్రామంలో నోముల బిక్షపతి యాదవ్ ఇల్లు అగ్గి ప్రమాదానికి గురి కావడం జరిగింది. మానవతా దృక్పథంతో వడాయిగూడెం మాజీ సర్పంచ్ గుండు మనీష్ కుమార్ గౌడ్ , టి యు డబ్ల్యు జే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ శనివారం రోజు బిక్షపతి కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. గ్రామ బిఆర్ఎస్ నాయకులు జక్కుల చంద్రయ్య , కోట చంద్రమౌళి , నోముల నరసింహ (సీఈవో) గుండు రవి గౌడ్ , బబ్బురి సుమన్ దుమ్ము లు మాట్లాడుతూ బిక్షపతి కుటుంబ ఇల్లు కోల్పోయిన నేపథ్యంలో వారి కుటుంబ సభ్యులకు ఆ దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని , మనీష్ యువసేన , దుర్గామాత ఉత్సవ కమిటీ , ఎంఆర్పిఎస్ అభిమానుల తరఫున గ్రామ మాజీ సర్పంచ్ గుండు మనీష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందన్నారు. ఈలాంటి సహాయంలో తప్పులు వెతికేవారు ఉన్నారని , అమ్మ పెట్టదు..అడుక్కు తిననీయదు అని వారు చేయరు మరొక్కరిని చేయనీయకుండా తప్పుడు ప్రచారాలు చేస్తూ గ్రామ ప్రజలను తప్పు త్రోవ పట్టిస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

## గాగిల్లాపూర్‌లో రైతులను కలిసిన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



**బెజ్జంకి, ఏప్రిల్ 4(ప్రజావాణి):**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రైతులతో ఆత్మీయంగా సమావేశమ య్యారు.ఈ సందర్భంగా ఆయన రైతుల సమస్యలు,వారి జీవన పరిస్థితులు,పంటల పరిస్థితి గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తన వంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.ప్రభుత్వం రైతులకు మరింత మద్దతు అందించాలని సూచిస్తూ, రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యమని తెలిపారు

## రహదారిపై ముమ్మరంగా వాహనాల తనిఖీలు: ఎస్ఐ షరీఫ్



**ప్రజావాణి ప్రతినిధి దేవిపట్నం ఏప్రిల్ 4** :ఇందుకూరు పరగాసానిపాడు ప్రధాన రహదారిపై శనివారం పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహిం చారు. ఎస్ఐ షరీఫ్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.రహదారిపై వెళ్లే ద్విచక్ర వాహనాలు, కార్లు మరియు ఇతర వాహనాలను ఆపి, వాటికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ మరియు పొల్యూషన్ సర్టిఫికెట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారికి, నంబర్ ప్లేట్లు సరిగా లేని వాహనదారులకు ఎస్ఐ షరీఫ్ కౌన్సెలింగ్ నిర్వహించారు.మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఈ సందర్భంగా ఎస్ఐ హెచ్చరించారు.

## పుణ్యక్షేత్రం ఇల్లందకుంట వైభవంగా శ్రీ సీతారామచంద్రస్వాముల పెద్ద రథోత్సవం

- చంద్రరథోత్సవంలో పాల్గొన్న ప్రణవ్
- శ్రీరాముడు కదలాడిన అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాల్లో భాగంగా చంద్ర రథోత్సవంపై స్వామివారు కొలువుదీరిన శ్రీరాముడు
- ఆలయచైర్మన్ రామారావు డైరెక్టర్లు ఇల్లందకుంటఆలయ ఈఓ సుధాకర్







**జమ్మికుంట ఏప్రిల్ 4( ప్రజావాణి):**శ్రీ రాముడు కదలాడిన పుణ్యక్షేత్రం ఇల్లందకుంట అని ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం రోజున ఇల్లందకుంట బ్రహ్మోత్సవాల్లో భాగంగా చంద్ర రథోత్సవంపై స్వామివారు కొలువుదీరిగా ప్రణవ్ దర్శించుకున్నారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ అంగరంగ వైభవంగా బ్రహ్మోస్తవాలు పాలకవర్గం,అధికారులు నిర్వహించాం ని వారికి అభినందనలు తెలిపారు.ఆ శ్రీరాముడి ఆశీస్సులతో హుజూరాబాద్ ప్రాంతం సుభిక్షంగా ఉండాలనీ భగవంతుణ్ణి వేడుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్మన్ సుహాసినిడైరెక్టర్లుఆలయ చైర్మన్ రామారావుడైరెక్టర్లుఇల్లందకుంట,జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుఆలయ ఈఓ సుధాకర్.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుపాలకవర్గం పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలి

- భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్









**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 04):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలంలో శనివారం రోజు జిల్లా కలెక్టర్ అంకిత్ విస్తృత స్థాయి క్షేత్ర పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, విద్యాసంస్థలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వ్యవసాయ క్షేత్రాలు తదితరాలను సమగ్రంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలి" అని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించడం ప్రతి అధికారి బాధ్యత అని తెలిపారు. భూభారతి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, వాటిపై సమగ్ర నివేదికలు సమర్పిం చాలని ఆదేశించారు.ముందుగా అనంతోగు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, గ్రామంలో మంజూరైన 19 ఇళ్లలో ప్రస్తుతం 3 ఇళ్లు రూఫ్ స్థాయికి చేరుకున్నట్లు అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. లబ్ధిదారు గలిగ నాగలక్ష్మి ఇంటి నిర్మాణాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేసి, పనుల నాణ్యత, వినియోగిస్తున్న సామాగ్రి, ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు. మిగిలిన ఇళ్ల నిర్మాణాలను కూడా నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా ప్రతి అర్హులైన కుటుంబానికి నాణ్యమైన గృహాన్ని అందించాలన్న లక్ష్యాన్ని సాధించాలన్నారు.ఆళ్లపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాస స్థాయిని తెలుసుకుని, బయాలజీ వంటి విషయాల్లో డయాగ్రామ్స్ ప్రాక్టీస్ చేయాలని సూచించారు. పాఠశాల కిచెన్, స్టోర్ రూమ్‌లను తనిఖీ చేసి, విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని సిబ్బందికి ఆదేశించారు. విద్యుత్ సమస్య కారణంగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిసిన నేపథ్యంలో, ఇన్వర్టర్ ఏర్పాటు ద్వారా సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆళ్లపల్లి గ్రామంలో రైతు మద్దెల వెంకటేశ్వర్లు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటను పరిశీలించిన కలెక్టర్, సాగు విధానం, దిగుబడి, ఆదాయం వంటి అంశాలపై రైతుతో చర్చించారు. ఆయిల్ పామ్ సాగుతో రైతులకు స్థిరమైన ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని పేర్కొంటూ, ఆధునిక సాగు పద్ధతులను అవలంబించాలని సూచించారు. మండలంలో 400 ఎకరాల లక్ష్యానికి గాను 290 ఎకరాల్లో సాగు పూర్తయిందని అధికారులు వివరించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, ఇన్‌పేషెంట్, ఔట్‌పేషెంట్ విభాగాలు, ల్యాబ్, మందుల గది తదితరాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అవసరమైన అన్ని మందులు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని, వాటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. 108 అంబులెన్స్ సేవలను కూడా పరిశీలించి, అత్యవసర సేవలపై వివరాలు సేకరించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, కార్యాలయ పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై సమీక్షించారు. ఈ సందర్భంగా "క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించడంపై అధికారులు దృష్టి సారించాలి" అని స్పష్టం చేశారు. భూభారతి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. మండలంలోని త్రాగునీటి పరిస్థితిపై విచారించిన కలెక్టర్, మిషన్ భగీరథ ద్వారా సరఫరా సక్రమంగా కొనసాగుతున్నప్పటికీ, ఎండాకాలంలో తలెత్తే సమస్యలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ చర్యలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. వాటర్ ట్యాంకుల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, లేకపోతే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఫాగింగ్ యంత్రాల వినియోగంపై కూడా సమీక్షించారు. మొబైల్ సిగ్నల్ సమస్యలపై విచారించగా కొన్ని గ్రామాల్లో కనెక్టివిటీ సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. వ్యవసాయ రంగంపై సమీక్షలో భాగంగా మండలంలో సాగు అవుతున్న పంటల వివరాలు తెలుసుకున్నారు. నీటి లభ్యత, భూగర్భ జలాల పరిస్థితి, బోర్ల ద్వారా సాగునీటి అందుబాటుపై అధికారులను ప్రశ్నించారు. మహిళా సంఘాలను బలోపేతం చేసి, ప్రతి మహిళను సంఘాల్లో సభ్యురాలిగా చేర్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పనుల పురోగతిని కూడా సమీక్షించారు.విద్యాశాఖపై సమీక్ష సందర్భంగా మధ్యాహ్న భోజన పథకంలో మండలంలో ఉన్న అన్ని పాఠశాలలు మెనూ పాటించకపోవడంతో పాటు ఆహార నాణ్యత లోపాలు తమ పరిశీలనలో వచ్చాయని ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్, అన్ని పాఠశాలలను నిరంతర తనిఖీలు చేసి నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనియెడల నీపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ శాంతారావును హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు. త్రాగునీరు, పారిశుధ్యం, విద్య, వైద్యం, వ్యవసాయం వంటి అన్ని రంగాల్లో అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ జగదీష్వర్ ప్రసాద్, ఎంపీడీఓ శ్రీను, మండల ప్రత్యేక అధికారి లాల్ చంద్, ప్రధానోపాధ్యాయురాలు సరోజినీ, హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతానికి చర్యలు తీసుకోవాలి.

- జిల్లా కలెక్టర్ అంకిత్






**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 04):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని ఏరియా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, వైద్యశాఖ అధికారులతో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆసుపత్రుల పనితీరు, అభివృద్ధి పనులు, ఆరోగ్యశ్రీ సేవలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అమలవుతున్న ఆరోగ్యశ్రీ సేవలపై పూర్తి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రుల పరిధిలో కొనసాగుతున్న నూతన నిర్మాణాలు, మరమ్మత్తుల పనుల పురోగతిని సమీక్షించి, పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ఆసుపత్రి వారీగా సూపరింటెండెంట్ల నుండి సమాచారం సేకరించి, ఆసుపత్రుల్లో నెలకొన్న సమస్యలు, సిబ్బంది కొరత, వైద్యుల లభ్యత వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన సిబ్బంది, వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, వైద్యులు సమయపాలన పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మరుగుదొడ్ల మరమ్మత్తుల అవసరాన్ని సూపరింటెండెంట్ తెలియజేయగా, వెంటనే అవసరమైన చర్యలు తీసుకుని పనులను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న అత్యాధునిక వైద్య సేవలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, పేద ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రులపైనే విశ్వాసం పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సాధారణ ప్రసవాలు, సిజేరియన్ ప్రసవాల వివరాలను సమీక్షించి, అవసరమైన చోట సేవలను మరింత మెరుగుపరచాలని తెలిపారు. ప్రతి ఆసుపత్రిలో పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు తగిన శానిటేషన్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని బ్లడ్ బ్యాంకుల పనితీరు, రక్త నిల్వల వివరాలను పరిశీలించి అత్యవసర సేవలకు ఎటువంటి లోటు లేకుండా చూడాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతానికి కృషి చేయాలని, ప్రైవేటు స్కానింగ్ సెంటర్లపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ, తనిఖీలు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో నమోదు అవుతున్న సికిల్ సెల్ అనీమియా కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, కేసుల అధికత ఉన్న మండలాలు, పరీక్షల నిర్వహణ విధానం, కిట్ల లభ్యతపై పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఓ రవిబాబు, ఏరియా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డ్రైవర్స్ కాలనీ పట్టాలు రద్దు నిర్ణయాన్ని విరమించుకోవాలి..

- కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి..
- బండారు రాజా డిమాండ్.






**పలాస ప్రజావాణి ప్రతినిధి :** తూర్పు గోదావరి జిల్లా కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం జగ్గంపేట పంచాయతీ పరిధి డ్రైవర్స్ కాలనీకి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారము జగ్గంపేట ఎంఆర్ఓ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు, జగ్గంపేట మాజీ ఉప సర్పంచ్ బండారు రాజా మాట్లాడుతూ 2010లో సర్వేనెంబర్ 196/2లో సుమారు 200మంది (డ్రైవర్లు, ఆశ వర్కర్లు, సెక్స్ వర్కర్లు, విలేకరు) లకు అప్పటి ప్రభుత్వం పట్టాలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వాలు మారిన ఆ కాలనీ అభివృద్ధి చెందలేదని వారు తెలిపారు. చిన్నచిన్న పేదలు అప్పుల బాధలు పడలేక అమ్ముకోవడం జరిగిందని, అప్పట్లో ఇల్లు లేని నిరుపేదలు రూపాయి రూపాయి దాచుకొని ఆ స్థలాలు కొనుక్కోవడం జరిగిందని,ఆ కాలనీలో మౌలిక వసతులు లేక అవి ఖాళీగానే ఉండిపోయాయని వారు తెలిపారు. తక్షణమే స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గారు స్పందించి, డ్రైవర్స్ కాలనీలో ఎవరైతే లబ్ధిదారులు ఉన్నారో వాళ్లందరికీ హౌసింగ్ లోన్లు ఇప్పించి,మౌలిక వసతులు కల్పించాలని, పట్టాలు రద్దు విషయంలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేయొద్దని మరొక్కసారి వారు కోరారు. ఈ కార్యక్రమంల రైతు కూలి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే సతీష్, డాన్ శ్రీను, తోట వాసు, సత్తిబాబు, మణికుమారి, సుబ్బు, షేక్ బాజ్జి, భాను, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాపన్న



**రేగొండ, ఏప్రిల్ 4 ( ప్రజావాణి):**ఈరోజు భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం లోని జూబ్లీ నగర్ గ్రామానికీ చెందిన కాటశీ వీరారెడ్డి ఎనమిది రోజుల క్రితం చనిపోగా మరియూ పింగిళి శ్రీనివాస్ రెడ్డి రెండు రోజుల క్రితం చనిపోగా వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు నారాయణపూర్ గ్రామానికి చెందిన అప్పం చేరాలు గారి తల్లి ఐలుకొమ్రమ్మ ఐదు రోజుల క్రితం చనిపోగా వారి కుటుంబం సభ్యులను కలిసి పరామర్శించారు రూపిరెడ్డి పల్లి గ్రామానికీ చెందిన పరిపాటి గోవర్ధన్ రెడ్డి తల్లి లక్ష్మి ఇటీవల కాలంలో చనిపోగా వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించినారు రెపాక గ్రామానికీ చెందిన బిజెపి మాజీ బూత్ అధ్యక్షులు సుదమల్ల ప్రశాంత్ అమ్మమ్మ పొనగంటి లక్ష్మి తొమ్మిది రోజుల క్రితం చనిపోగా వారి కుటుంబం సభ్యులను కలిసి పరామర్శించారు చనిపోయినా వారి కుటుంబం సభ్యులను పరామర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గం సభ్యులు లివెన్నంపెల్లి పాపయ్య లి వారి వెంట పార్లమెంటు కోకన్వీనర్ లింగంపెల్లి ప్రసాదరావు బిజెపి మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ జిల్లా నాయకులు ఎర్రం సదాశివుడు భాగర్తిపేట బిజెపి గ్రామ సర్పంచి పెరుమాండ్ల శ్రీలత తిరుపతి గౌడ్ , నారాయణపూర్ బిజెపి ఉపసర్పంచ్ మోటం మౌనిక రాజశేఖర్, మండల ఉపాధ్యక్షులు ఎల్లవుల రాజు, సర్వు కుమార్ మండల కోశాధికారి పింగిళి రవీందర్ రెడ్డి మండల నాయకులు మామిడిశెట్టి రాజు, చావటి సంతోష్,బూత్ అధ్యక్షులు కన్నెబోయిన భాస్కర్, బొద్దిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, పోనగంటి శ్రీను, పగడాల మనోహర్ రెపాక గ్రామ వార్డు సభ్యులు రాజు, నవనీత ఆయా గ్రామాల కార్యకర్తలు తదితర పాల్గొన్నారు

# బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం చేపట్టాలి

- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్









**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 04):** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకాన్ని వేగవంతం చేయడానికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో సహకరించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. శనివారం రోజు హైదరాబాదు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలాల వారీగా ఇప్పటికే అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులకు (ఏఈఆర్ఓలు), బూత్ లెవెల్ అధికారులకు బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకంపై సమావేశాలు నిర్వహించినందున, ఎస్ఐఆర్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారం తీసుకోవాలని సూచించారు. ఇంకా సమావేశాలు జరగని ప్రాంతాల్లో వెంటనే సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బూత్ లెవెల్ అధికారులు సంబంధిత యాప్‌పై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని, ఓటరు వివరాల మ్యాపింగ్ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు .

ఐడీఓసీ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి ఇప్పటికే 61.25 శాతానికి చేరుకుందని తెలిపారు. మిగిలిన పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని, ప్రతి మండలంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటూ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం పెంచి బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకాన్ని త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటు న్నామని పేర్కొన్నారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, ఖచ్చితత్వంతో సాగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులకు బాసట

- మద్దులపల్లి మార్కెట్‌లో కొనుగోలు కేంద్రం ప్రారంభం



**పాలేరు ప్రతినిధి కొలిశెట్టి వేణు, ప్రజావాణి, ఏప్రిల్ 4 :**రైతులు పండించిన ప్రతి గింజకూ మద్దతు ధర కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి మార్కెట్ లో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, మున్సిపల్ చైర్మన్ పోకబత్తిని అనితతో కలిసి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని, కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

శుభకార్యక్రమలకు హాజరు అలాగే కూసుమంచి మండలం లోక్య తండా గ్రామంలో జరిగిన పలు వివాహ వేడుకలకు తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో లబ్ధిదారుడు దండి రామారావు నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు.

# ఆరుసార్లు దరఖాస్తు.. జిల్లా కలెక్టర్ సిఫారసు..?
# అయిన పట్టించుకోని దౌర్భాగ్యం..

- అడ్డగోలుగా 30 మందిని నియమించిన ఖమ్మం మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్..?
- నాటి కలెక్టర్కు సిఫారసు చేసి లక్షలు దండుకున్న మాట వాస్తవం కదా. అంటున్న నిరుద్యోగులు
- ఏ లెక్క ప్రకారం నియామకాలు జరిపారు..
- ఆ నిబంధనలు ఉల్లంఘించి.. అక్రమ శానిటేషన్ ఉద్యోగాలు దోచిపెట్టిన ఆ రాజేశ్వర్ పై చర్యలు తీసుకుంటారా...,?




ప్రిన్సిపాల్, ప్రభుత్వ వైద్య కళాశాల, ఖమ్మం వారి కార్యాలయం

తేది : 03.11.2025

<<>><<>>

ప్రిన్సిపాల్/Addl/DME
ప్రభుత్వ వైద్య కళాశాల
ఖమ్మం.

To



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ఖమ్మం జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీలో అక్రమ నియామకాలు జరిగినట్లు బాధితులు ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. 2023లో మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ గా విధులు నిర్వహించిన ఓ ప్రిన్సిపాల్ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి అడ్డగోలుగా అక్రమ నియామకాలు చేసినట్లు దరఖాస్తులు నిరుద్యోగులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో మన ప్రజావాణి తెలుగు దినపత్రిక ఖమ్మం బ్యూరో సేకరించిన సమాచారం ప్రకారం పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆనాటి కలెక్టర్ చైర్మన్గా ఉన్న నేపథ్యంలో జరిగిన నియామకాలలో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి ఆరుసార్లు దరఖాస్తు చేసిన కానీ నిబంధనల ప్రకారం అర్హతలు ఉన్నప్పటికీ వేరే వారిని నియామకం చేసినట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు తెలుస్తోంది. ఈ విషయంపై ప్రస్తుత మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ శంకర్ రావును మన ప్రజావాణి ప్రతినిధి ప్రశ్నించగా సోమవారం మంగళవారం హైదరాబాదులో మీటింగ్ ఉన్నది మీరు పంపించిన విషయాలు ఆధారాలు పరిశీలించాను. మంగళవారం సాయంత్రం మీకు పూర్తి సమాచారం ఇస్తాను ఈ అంశంపై విచారణ పై విచారణ చేసి జిల్లా కలెక్టర్కు నివేదిక అందజేస్తానని అన్నారు.

మరి కొన్ని సమగ్ర ఆధారాలతో.. ఆ రాజేశ్వర్ వ్యవహారం పై తరువాయి భాగంలో వేచి చూడండి..!

# తహసీల్దార్ లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్


GOVERNMENT OF TELANGANA
PROCEEDINGS OF THE DISTRICT COLLECTOR, JAYASHANKAR BHUPALPALLY
PRESENT: SRI RAHUL SHARMA, I.A.S.


DISTRICT COLLECTOR
JAYASHANKAR BHUPALPALLY

**జయశంకర్ భూపాలపల్లి, ఏప్రిల్ 4( ప్రజావాణి):-**జయశంకర్ జిల్లాలో తహసీల్దార్లు మరియు నాయబ్ తహసీల్దార్లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు తమకు కేటాయించిన కొత్త స్థానాల్లో విధుల్లో చేరాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విధుల్లో చేరిన వెంటనే సంబంధిత చేరిక నివేదికలను సమర్పించాలని స్పష్టంచేశారు.అధికారులు విధుల్లో చేరడంలో ఆలస్యం చేయకుండా, ప్రభుత్వ పరిపాలనా పనులు నిరంతరంగా సాగేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# రేగొండ పోలీస్ స్టేషన్ పరిధి



**రేగొండ ఏప్రిల్ 4, (ప్రజావాణి):-**రేగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీ డి. సుధాకర్ తెలిపారు.వివరాల్లోకి వెళితే, టేకుమట్ల మండలానికి చెందిన ట్రాక్టర్ యజమాని కొండ్రా రమేష్ ఎలాంటి చెల్లుబాటు అయ్యే అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న సమయంలో పోలీసులు పట్టుకున్నారు. అనంతరం రమేష్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అలాగే అనుమతి పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం...

- యాదాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04:**ప్రభుత్వ కార్యాలయాలపై కూడా కాంగ్రెస్ పాలనలో భద్రత కరువైంది. కాంగ్రెస్ కార్యకర్తలు హద్దుమీరి రౌడీ యిజంకు పాల్పడుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపన్యాసాలు కాంగ్రెస్ కార్యకర్తలకు ఊత మిస్తున్నాయి. బిఆర్ఎస్ పార్టీ జెండా దిమ్మెలను కూల గొడతామని , బహిరంగ సభల్లో ఉపన్యాసాలు , నిండు శాసనసభలో మా కాంగ్రెస్ పార్టీలో కండలు తిరిగిన ఎమ్మెల్యేలు ఉన్నారని , ప్రభుత్వానికి ఎవరు వ్యతి రేకంగా మాట్లాడిన గుడ్లు పీకేస్తానని , లాగులో తొండలు విడుస్తానని..మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలు హద్దు మీరి రౌడీయిజం చేస్తున్నారు. గతంలో కూడా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాలపై దాడులు చేశారు. ఇప్పుడు బరితెగించి గజ్వేల్ ఎమ్మెల్యే కార్యాలయంపై జరిగిన దాడిని హేహమైన చర్యగా భావిస్తున్నాం. దాడికి పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోకపోతే మా బిఆర్ఎస్ కార్యకర్తలు కూడా ప్రతిచర్యకు పాల్పడతారని హెచ్చరిస్తున్నాను. మీరు అధికారం ఉందని విర్రవీగితే రెండు సంవత్సరాలలో మా ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని..వచ్చినాక ఈరోజు దాడిలో పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తల పరిస్థితి ఏమైతదో ఒక్కసారి ఆలోచించు కోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి హెచ్చరించారు.



# అంబేద్కర్ భవనానికి మోక్షం ఎప్పుడు.

- ప్రజల్లో పెరుగుతున్న ఆవేదన.



**బెస్తపల్లి. మన ప్రజావాణి.** మంతిని మండలంలోని ఉమ్మడి గ్రామపంచాయతీకి సంబంధించిన బెస్ట్ పల్లి బస్టాండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ భవనం ప్రస్తుతానికి నిర్లక్ష్యానికి గురై దయనీయ స్థితిలో ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి సామాజిక కార్య క్రమాలకు సమావేశాలకు కేంద్ర బిందువుగా ఉండాలని అనుకున్న ఈ భవనం పాడి బడి పోతూ ప్రజలకు ఉపయోగంగా లేకుండా పోతుంది భవన మరమ్మతుల కోసం పలుమార్లు అధికారులకు చెప్పిన ఎలాంటి గా చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు దళిత నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ గారి ఆలోచనలకు ప్రతీకగా నిలవాల్సిన ఈ భవనం ఇలా నిర్లక్ష్యానికి గురి కావడం బాధాకరం మొత్తానికి అంబేద్కర్ భవనానికి మోక్షం ఎప్పుడో అని దళిత నాయకులు ఎదురుచూస్తున్నారు

# గోదావరిఖనిలో కారు ప్రమాదం

- ఒకరు మృతి,ముగ్గురికి గాయాలు



**గోదావరిఖని,మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 03:**గోదావరిఖని మార్కండేయ కాలనీలో శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, ముగ్గురు గాయపడ్డారు. వివరాల ప్రకారం మార్కండేయ కాలనీ నివాసి వేల్పుల శ్రీధర్ తన స్నేహితులు తడకల మహేందర్, మాలోతు శ్రీకాంత్, లక్ష్మణ్‌లతో కలిసి ఒక ఫంక్షన్‌కు హాజరై తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది.రాజేష్ థియేటర్ వైపు నుండి మున్సిపల్ కార్యాలయం వైపు మాలోతు శ్రీకాంత్ నడుపుతున్న ఐ 20 కారు టీఎస్ 22ఖీ 3419 అతివేగంగా వెళ్లడంతో అదుపుతప్పి గజలక్ష్మి ఎంటర్ప్రైజెస్ దుకాణం ఎదుట ఫుట్‌పాత్‌పైకి దూసుకెళ్లి నిర్మాణ సామగ్రిని ఢీకొని పక్కనే ఉన్న చెట్టు, కరెంట్ స్తంభాన్ని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో కారులో ఉన్న వేల్పుల శ్రీధర్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందగా,మాలోతు శ్రీకాంత్,తడకల మహేందర్, లక్ష్మణ్‌లకు తీవ్ర గాయాలయ్యాయి.శ్రీధర్ మృతదేహాన్ని గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించగా,గాయపడిన వారిని సింగరేణి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనంతరం మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు పంపించారు.మృతుడు శ్రీధర్‌తో పాటు గాయపడిన ముగ్గురూ సింగరేణి సంస్థలో ఉద్యోగులుగా పనిచేస్తున్నట్లు సమాచారం.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఎల్పుల శ్రీధర్ మృతితో కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

# బాలికలు హెచ్పీవీ వ్యాక్సినేషన్ వేయించుకోవాలి



**రాయికల్:ఏప్రిల్ 04 (ప్రజావాణి):** బాలికలకు గర్భాశయ క్యాన్సర్ రాకుండా ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న హెచ్పీవీ వ్యాక్సినేషన్ టీకా వేయించుకోవాలని సర్పంచ్ నాగుల మానస-సాయిరాజ్, వైద్యాధికారి కస్తూరి సతీష్ కుమార్ లు పేర్కొన్నారు. శనివారం రాయికల్ మండలంలోని వడ్డేలింగాపూర్ గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భాశయముఖ ద్వారా క్యాన్సర్ రాకుండా నిరోధించే హెచ్పీవీ వ్యాక్సిన్ వేయించుకోవాలని అన్నారు. మండలంలోని 14 సంవత్సరాల వయసు మొదలుకొని 15 సంవత్సరాల లోపు బాలికలు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.4గురు బాలికలకు వ్యాక్సినేషన్ టీకా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్వైజర్ ఇల్లెందుల శ్రీనివాస్, నర్సింగ్ ఆఫీసర్లు మౌనిక, సుమలత,ఫార్మసీ ఆఫీసర్ దీపిక,ల్యాబ్ టెక్నీషియన్ రాజమణి, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి,పంచాయతీ కార్యదర్శి సాయి, ప్రజా ప్రతినిధులు,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా ఉన్న బస్టాండ్.






**గుంజపడుగు. మన ప్రజావాణి.** మంథని మండలంలోని గుంజపడుగు గ్రామంలోని బస్టాండ్ నిరుపయోగంగా ఉందని పౌరసరఫరాల సంక్షేమ సంఘం మంతని నియోజక వర్గ వైస్ ప్రెసిడెంట్ ఎలుక సదానందం అన్నారు పాత బస్టాండ్ ముందు కొత్త బస్టాండ్ ఉందని ఈ రెండు బస్టాండ్లు ఉపయోగం గా లేవని అన్నారు చుట్టుపక్కల గ్రామాల నుండి సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు మూత్రశాలలు గాని మరుగుదొడ్లు గాని లేక మహిళా ప్రయాణికులకు చాలా ఇబ్బందిగా ఉందని అన్నారు అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన మూత్రశాలలు మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తా మని అంటున్నారు తప్ప చేయడం లేదు కావున మహిళ ప్రయాణికుల బాధను అర్థం చేసుకొని వారికి మరుగుదొడ్లు కట్టి యాలని పౌరసరఫరాల సంక్షేమ సంఘం మంతని నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ ఎలుక సదానందం కోరారు

# పార్క్ సమస్య రీల్స్ చేసే వరకు తెస్తారా అంటూ అధికారులపై చైర్మన్ ఆగ్రహం వ్యక్తం....

- కోదాడ అర్బన్ పార్క్ కు యుద్ధ పదికన అభివృద్ధి చర్యలు
- అర్బన్ పార్క్ ను పరిశీలించి పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ కుసుమ వెంకట్ రత్నం బాబు...
- పార్క్ నిర్వహణ కు ఇద్దరు కామాటిలు కేటాయించాలని అధికారులకు ఆదేశం
- స్థానికులకు పార్క్ సదుపాయాలు అందుబాటు లోకి తెస్తాం.. కుసుమ వెంకట్ రత్నం బాబు..





**కోదాడ, ఏప్రిల్ 04/ ప్రజావాణి** పార్క్ సమస్య రీల్స్ చేసే వరకు తెస్తారా అంటూ అధికారులపై చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేసారు. శనివారం కోదాడ మున్సిపల్ పరిధిలోని ఉత్తమ్ పద్మావతి నగర్ లో గల అర్బన్ పార్కు ను ఆమె పరిశీలించారు. పార్కులో యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులకు ఆదేశించి పనులు పర్యవేక్షించి మాట్లాడారు.పార్క్ నిర్వహణ కు ఇద్దరు కామాటిలు కేటాయించాలని అధికారులకు ఆదేశించారు. గతం లో లక్షల రూపాయలు వ్యయం చేసి ఏర్పాటు చేసిన పార్క్ ఈ దుస్థితి కి చేరడం పై స్థానికులు ఆవేదన వ్యక్తం చేసారు. కాగా స్పందించిన చైర్మన్ పార్క్ లో అన్ని సదుపాయాలు కల్పించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామనీ ఆదేశించారు. స్థానిక వార్డు ఆఫీసర్ వార్డు పార్క్ పర్య వేక్షణ చేయాలన్నారు. మునిసిపల్ బడ్జెట్ కేటాయించి పిల్లలు ఆటలు ఆడే పరి కరాలు, ఆహ్లాద కర వాతావరణం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ రామినేని ఉదయశ్రీ ప్రసాద్,మున్సిపల్ డిఈ సాయి లక్ష్మి , నాయకులు ఖాజా ఉన్నారు.

# అందరి ఆరోగ్యం కోసం "ప్రపంచ పర్యావరణ సంస్థ" కృషి అభినందనీయం

- సేవకు శ్రీ సార్వి సంస్థ నిర్వాహకురాలు స్రవంతి సహకారం మరువలేనిది.
- భద్రాచలం ఎంఈఓ టి.రమ







**భద్రాచలం/మన ప్రజావాణి (ఏప్రిల్ 04):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మండలంలోఅందరి ఆరోగ్యం కోసం "ప్రపంచ పర్యావరణ సంస్థ" కృషి అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భద్రాచలం ఎంఈఓ టి.రమ అన్నారు. ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో శ్రీ సార్వి సంస్థ నిర్వాహకురాలు స్రవంతి సహకారంతో శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో, పాల్వంచ పట్టణ బాలికల గురుకుల పాఠశాలలో, అన్నపురెడ్డిపల్లి ప్రాంతంలో బాలికల ఆరోగ్యం సామాజిక బాధ్యత అన్న అంశం అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సు సిహెచ్ కళాసాగర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భద్రాచలం ఎంఈఓ టి.రమ మాట్లాడుతూ భారతదేశంలో ఆడబిడ్డల నెలసరి కార్యక్రమం గురించి సరైన అవగాహన లేకపోవడం మూలంగా భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సైతం ప్రతి పాఠశాలలో ప్రతి కళాశాలలో టీనేజ్లోకి అడుగుపెట్టిన ప్రతి ఆడబిడ్డకు ప్రతి నెల నెలసరి కార్యక్రమానికి అవసరమైన మంత్లీ శానిటేషన్ ప్యాడ్స్ ను ఉచితంగా ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పిన కూడా శనివారం రోజు వరకు అమలుకు నోచుకోకపోవడం విచారకరమన్నారు. ఆడబిడ్డలకు అనేక రకాల అపోహలు మూలంగా అనేక రకాల మానసిక శారీరక సమస్యలు కొని తెచ్చుకుంటున్నారని ఈ కీలక సమయంలో ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ కార్యవర్గం ఆధ్వర్యంలో తమ పాఠశాలలో శ్రీ సార్వి సంస్థ నిర్వాహకురాలు స్రవంతి సహకారంతో వేల మంది ఆడబిడ్డలకు ఉచితంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వివిధ గిరిజన గుడాలల్లో సానిటేషన్ ప్యాడ్స్ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. సానిటేషన్ యాడ్స్ పంపిణీ కార్యక్రమాన్ని తమ పాఠశాలలో ప్రారంభించి విద్యార్థినిలకు ఆరోగ్యం పట్ల సంపూర్ణ అవగాహన కల్పించి ఆడపిల్లల్ని చదివించి ఆడపిల్లల్ని ఎదగనించడానికి ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న కృషిని కొనియాడారు. ప్రతి ఒక్కరు కూడా సేవను గుర్తించి ఆ సంస్థలో ప్రతి ఒక్కరూ పాల్గొని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం సభాధ్యక్షురాలు కళాసాగర్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ సంస్థ బడినీ గుడినీ కేంద్రంగా చేసుకొని గత 14 సంవత్సరాలుగా దేశంలో అనేక రాష్ట్రాలలో దాదాపుగా 10000 మంది ఉపాధ్యాయులకు పర్యావరణ పరిరక్షణ దైవ సేవ దేశ సేవగా వారికి శిక్షణ ఇప్పించడం జరిగిందన్నారు. అందులో భాగంగా భారత సుప్రీంకోర్టు పిలుపుమేరకు 13 సంవత్సరాలు దాటిన ప్రతి ఆడబిడ్డ, ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులు గ్రామీణ ప్రాంతాలలో, ఆదివాసి గిరిజన గూడాలలో సరైన అవగాహన లేక కనీసం నెలసరి కార్యక్రమాల మీద ఎన్నో అపోహల మూలంగా అనేక రకాల కష్టాలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరికి ఆరోగ్యకరమైన జీవితాన్ని జీవించే విధంగా ప్రపంచ పర్యావరణ సంస్థ పనిచేస్తుందని అందుకోసం ఈరోజు దాదాపు 20,000 మంది బిడ్డల కోసం ఈ కార్యక్రమాన్ని ఇక్కడ మనం ప్రారంభించడం జరిగిందని వివరించారు. అందుకు అందరు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ సార్వి సంస్థ నిర్వాహకురాలు స్రవంతి మాట్లాడుతూ ఒక ఆడబిడ్డగా, ఆడబిడ్డను కన్న తల్లిగా, నా జీవితంలో ఎదుర్కొన్న సమస్యల నుంచి తాను శనివారం రోజు ఈ సంస్థను స్థాపించి ప్రతి ఇంట్లో ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో ఆనందంగా ఆరోగ్యకరంగా జీవించడానికి ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న కృషికి తన వంతు బాధ్యతగా ఇందులో పాల్గొని వీరితో కలిసి రాబోవు రోజులలో మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు. ముఖ్యంగా ఏజెన్సీ ఏరియాలలో, ఆదివాసి గూడాలలో, తండాలలో మహిళలకు సరైన అవగాహన లేకపోవడం మూలంగా నెలసరి కార్యక్రమాలు పరిశుభ్రమైనటువంటి బయో డీగ్రేడబుల్ తయారైన శానిటేషన్, నాప్కిన్స్ ను ఇవ్వాలని, శనివారం రోజుతో ఈ సంస్థను స్థాపించారని, అందుకు మీ అందరి తోడ్పాటు అందించి, దేశంలో ఉన్న మహిళలందరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆరోగ్య దేశం నిర్మాణం అవుతుందని, తాను నమ్ముతున్నానని పేర్కొన్నారు. అందుకు అందరు సహకరించాలని పిలుపునిచ్చారు. సంస్థ ఉపాధ్యక్షురాలు సీనియర్ జర్నలిస్టు జాతీయ ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత శిల్పిక మాట్లాడుతూ నేడు దేశంలో మహిళల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు. ఆరోగ్య విషయంలో మహిళలు సరైన అవగాహన లేకపోవడం మూలంగా క్యాన్సర్ బారిన పడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో నిమిషానికి ఒక ఆడబిడ్డ క్యాన్సర్ భూతానికి గురవుతున్నారని తెలిపారు. నేడు దేశంలో ఇప్పుడు సగటున 20 నుంచి 26,000 మంది అనేక రకాల కాలుష్యాల మూలంగా, జల కాలుష్యం, వాయు కాలుష్యం, భూ కాలుష్యం మూలంగా చనిపోతున్నారని వివరించారు. ఇప్పటికైనా మనమందరం సామాజిక బాధ్యత తోటి సరైన అవగాహనతోటి జీవించడానికి అందరూ కలిసి రావలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ భద్ర మాట్లాడుతూ ఆడబిడ్డల చదువు ఆరోగ్యం దేశ అభివృద్ధికి చాలా ముఖ్యమైనదని తెలిపారు. అభివృద్ధి చెందిన దేశాలలో అక్కడి ప్రభుత్వాలు ప్రజల విద్యకు ప్రజల ఆరోగ్యానికి ముఖ్యంగా ఆడబిడ్డల విద్యకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాయని చెప్పారు. సరైన అవగాహన లేకపోవడం మూలంగా ఆడబిడ్డలకు అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని చెప్పారు. ఇప్పటికైనా ప్రతి పాఠశాలలో, ప్రతి విద్యాలయంలో, ప్రతి కళాశాలలో, ప్రతి విశ్వవిద్యాలయంలో తప్పనిసరిగా బయో డీగ్రెబుల్ మంచిగా నాణ్యమైన మంత్లీ శానిటేషన్, నాప్కిన్స్ ఇవ్వాలని ప్రపంచ పర్యావరణ సంస్థ పాలకులకు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ముందుకు తీసుకొని పోయి ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని ఆడబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడడానికి అందరూ సహకరించాలని సూచించారు. ఈ సందర్భంగా పాల్వంచ పట్టణ అధ్యక్షురాలు శ్వేతా నాయుడు మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ సంస్థ కేవలం పర్యావరణ సమస్యల కోసమే కాకుండా మహిళలు ఆదివాసీల ఆరోగ్యం కోసం కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు సమాజంలో వివక్షత గురవుతున్న వారి కోసం వారి ఆరోగ్యం కోసం వారి అభివృద్ధి కోసం గత 14 సంవత్సరాలుగా తమ సమస్య పనిచేస్తూ ఉందని చెప్పారు. అందులో భాగంగా భద్రాచలం శ్రీ రామచంద్ర వారి పాదాల సాక్షిగా, ఈ సేవ కార్యక్రమాన్ని ప్రారంభించుకొని దేశంలో అన్ని రాష్ట్రాలకు, అన్ని ప్రాంతాలకు విస్తరించడానికి అందరూ మాతో కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ప్రపంచ పర్యావరణ సంస్థ ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి కోనేటి, జాతీయ కార్యదర్శి సాగర్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి క్రాంతి నాయుడు, సహాయ కార్యదర్శి ఉపేందర్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బరిగల భూపేష్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు శ్యామ్ నాయుడు, తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ శివ యాదవ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ భరత్, వంశీ, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ప్రపంచ పర్యావరణ సంస్థ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# టెండర్ పేరుతో కార్మికుల కుటుంబాలను రోడ్డుపాలు చేయొద్దు

- కొత్త టెండర్ పిలిచి, కార్మికులకు డ్యూటీలను కల్పించాలి
- ఆందోళన, పోరాటాలకు ఎస్ సి కే ఎస్- సిఐటియు పిలుపు
- దూలం శ్రీనివాస్
- కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు



**మందమర్రి, (మన ప్రజావాణి) ఏప్రిల్ 4:**కొత్త టెండర్లు పిలిచి కార్మికులకు డ్యూటీలను కల్పించాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ తెలిపారు. వారు మాట్లాడుతూ మందమర్రి డివిజన్ పరిధిలో పనిచేస్తున్న ఎస్‌డిపిసి ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల కు సంబంధించిన టెండర్ గడువు ముగిసి నెల రోజులు గడిచిపోతున్న, నేటికీ కొత్త టెండర్ పిలవకపోవడంతో దాని పైనే ఆధారపడిన దాదాపు 220 కుటుంబాలు ఒక్కసారిగా రోడ్డున పడ్డాయి. దీనిపై అధికారులను పలుమార్లు కలిసిన రేపు, మాపు అంటూ కాలయాపన చేస్తూ కార్మికులను ఆశ పెట్టడమే తప్ప, కార్మికులకు న్యాయం చేసే పద్ధతిలో అధికారులు వ్యవహరించడం లేదు. ఇంత పెద్ద మొత్తంలో ఉపాధి పొందే కార్మికుల విషయంలో నిర్లక్ష్యమే ప్రధాన కారణమా? లేకుంటే వారిని తొలగించేందుకే ఈ జాప్యం చేస్తున్నారా అనేది కార్మికుల్లో భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి. గత నెల రోజులుగా ఉపాధి లేక కార్మికులు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఏరియా జిఎం దీనిపై స్పందించి, కొత్త టెండర్ పిలిచి, కార్మికులందరినీ వెంటనే వీధిలోకి తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియుగా కోరుకుంటున్నాం. కొత్త టెండర్ పిలిచి, కార్మికులందరిని వీధిలోకి తీసుకోవాలని ఆరవ తేదీ సోమవారం నుండి నిరసన, ఆందోళనలకు సైతం పిలుపునివ్వడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించకుంటే రాబోయే రోజుల్లో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు..

# ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి రథోత్సవం కార్యక్రమానికి హాజరైన పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్

- తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావాలని రామయ్యను కోరుకున్న ఎంపీ ఈటల రాజేందర్
- ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్న ఎంపీ ఈటెల





**జమ్మికుంట ఏప్రిల్ 04 ప్రజావాణి:**హుజురాబాద్ నియోజకవర్గం ఇల్లందకుంట సీతారామచంద్రస్వామి రథోత్సవ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకొని రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లందకుంట సీతారామచంద్ర స్వామి ఆలయం శ్రీరాముడు నడిగాడిన ప్రాంతంగా పేరుగాంచిందిస్వయంభు దేవాలయంవందల సంవత్సరాల క్రితం ఈ దేవాలయం కట్టబడిందన్నారుఈ చుట్టుపక్క ప్రాంత ప్రజలందరూ వేలాదిగా తరలివచ్చి సీతారామ కళ్యాణోత్సవం మొదలుపెట్టి రథోత్సవం వరకు గొప్పగా నిర్వహించుకుంటున్నారని అన్నారు.ఈ ఆలయాన్ని గొప్పగా నిర్మించుకోవాలని పాత ఆలయం కి సౌకర్యాలు పెంచి గ్రామస్తుల సహకారంతో గొప్ప రథాన్ని నిర్మాణం చేసుకున్నామని తెలిపారు. ఈ ఆలయ ప్రాంగణమంతా కొన్ని కోట్ల రూపాయలతో బాగు చేయించాము.వేలాదిమంది ఇక్కడ పెళ్లిళ్లు చేసుకుంటారు అనేక దైవిక కార్యక్రమాలు జరుపుకునేందుకు వీలుగాఈ ప్రాంత ప్రజలకు సౌకర్యాలు ఉండాలని రెండు పెద్ద షెడ్డులు నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ఒక మాటలో చెప్పాలంటే ఈ ఆలయంలో నేను ఇక్కడ ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న కాలంలో గొప్పగా అభివృద్ధి చేశాము. రాబోయే కాలంలో మరింత అభివృద్ధి చేసుకుందామని వేలాదిమంది భక్తులు అక్కడికి వచ్చేలా చేయడంలో ఇక్కడ ఉన్న యజమాన్యం తోర్పాటు అందించాలని కోరారు రాబోయే కాలంలో భారతీయ జనతా పార్టీ రాష్టంలో అధికారంలోకి రావచ్చు ప్రజలకు మంచి జరగాలని కోరారు

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# అపర భద్రాదిగా పేరుగాంచిన ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్న

- కేంద్ర సహాయం మంత్రి బండి సంజయ్
- 6 గ్యారంటీలు అమలైనట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తా
- అమలు చేయలేదని నేను నిరూపిస్తాసీఎం పదవికి రాజీనామా చేస్తావా
- కేరళ మీడియాను తీసుకుని తెలంగాణలో పర్యటించేందుకు సిద్ధమా
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి బండి సంజయ్ సవాల్
- అబద్దాలాడటంలో రేవంత్ రెడ్డికి ఆస్కార్ ఇవ్వొచ్చని ఎద్దేవా
- బీహార్, ఢిల్లీ, మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమికి ముఖ్యమంత్రి చెప్పిన అబద్దాలే ప్రధాన కారణమని వ్యాఖ్య
- కేరళకు రేవంత్ రెడ్డి వెళ్లింది కాంగ్రెస్ పెద్దలకు మూటలు అప్పగించడానికే
- రేవంత్ రెడ్డి చెబుతున్న అబద్దాలే కేరళలో మళ్లీ కాంగ్రెస్ ను ఓడించబోతోంది
- కేరళ ప్రజలతోపాటు మీడియాకు అప్పీల్ చేస్తున్నాఒక్కసారి తెలంగాణకు రండి
- 6 గ్యారంటీల అమలుపై క్షేత్ర స్థాయిలో ప్రజాభిప్రాయ సేకరణ చేయండి





**జమ్మికుంట ఏప్రిల్ 4 (ప్రజావాణి)**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేరళ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు తెలంగాణలోఅమలవుతున్నాయని చెప్పడం పచ్చి అబద్ధమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు అబద్దాలాడటంలో రేవంత్ రెడ్డికి ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా సీఎంకుసవాల్. విసిరారుసీఎంగారుకేరళ మీడియాను వెంట బెట్టుకుని తెలంగాణలో ఏ గ్రామానికైనా వెళదాం. మహిళలకు నెలనెలా రూ.2500లు, తులం బంగారం, స్కూటీ, వృద్దులకు రూ.4 వేల ఆసరా పెన్షన్లు, నిరుద్యోగులకు రూ.4 వేల భృతి, విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు కౌలు రైతులు, రైతు కూలీలకు రైతు భరోసా పైసలు ఇస్తున్నట్లు మీరు నిరూపిస్తే నేను వెంటనే కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేస్తా పై వాటిలో ఏ ఒక్క హామీ కూడా అమలు చేయడం లేదని నేను నిరూపిస్తా. మీరు ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెబుతారాఅంటూ సవాల్ విసిరారుఈరోజు హుజూరాబాద్ లో డంపింగ్ యార్డు స్థల పరిశీలనకు వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కేరళ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి తీరుపై మండిపడ్డారు ఏమన్నారంటేఅబద్దాలాడటంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చు గతంలో బీహార్, ఢిల్లీ, మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడానికి ప్రధాన కారణం రేవంత్ రెడ్డే. స్టార్ క్యాంపెయినర్ గా ఆయా రాష్ట్రాలకు వెళ్లిన రేవంత్ రెడ్డి తెలంగాణలో 6 గ్యారంటీలను అమలు చేస్తున్నామని, వచ్చి పరిశీలించాలని చెప్పారు. ప్రజలు వాస్తవాలు తెలుసుకుని కాంగ్రెస్ కు కర్రుకాల్చి వాతపెట్టారుఇప్పుడు కేరళలో కూడా మళ్లీ 6 గ్యారంటీలను తెలంగాణలో అమలు చేస్తున్నామని రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలాడుతున్నారు. నిజానికి సీఎం రేవంత్ రెడ్డి కేరళకు వెళ్లింది మూటలు అప్పగించడానికే తప్ప చేసిందేమీ లేదురేవంత్ రెడ్డి గుండెపై చేయివేసుకుని చెప్పాలి. మహిళలకు రూ.2500లు తులం బంగారం స్కూటీ, రూ.4 వేల ఆసరా పెన్షన్లు, విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు నిరుద్యోగులకు రూ.4 వేల భృతి కౌలు రైతులు రైతు కూలీలకు రైతు భరోసా పైసలు ఇచ్చావా స్పష్టం చేయాలి. రైతులకు రైతు భరోసా పైసలు కూడా ఎకరానికే పరిమితం చేసి ఊరించి ఊరించి సంపుతున్నారు. అంతెందుకు ఉద్యోగ విరమణ చేసిన వాళ్లకు పెన్షన్ బెన్ ఫిట్స్ ఇవ్వడం లేదు ఉద్యోగులకు డీఏలు ఇవ్వడం లేదుఈ సందర్భంగా హుజూరాబాద్ గడ్డపైనుండి సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ చేస్తున్నాతెలంగాణలో ఏ గ్రామానికైనా వెళదాం అవసరమైతే కేరళ మీడియాను కూడా తీసుకొద్దాం. ఏ గ్రామంలోనైనా మహిళలకు నెలనెలా రూ.2500లు ఇస్తున్నావని ప్రూవ్ చేస్తే నేను మంత్రి పదవికి రాజీనామా చేస్తా. నిరుద్యోగ భృతి, విద్యా భరోసా కార్డు, ఆసరా పెన్షన్ పెంపు, కౌలు రైతులు, రైతు కూలీలకు రైతు భరోసా ఇచ్చినట్లు రుజువు చేసినా నేను నా మంత్రి పదవికి రాజీనామా చేస్తాపై పథకాల్లో ఒక్కటి కూడా అమలు చేయలేదని నేను నిరూపిస్తాముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తావా? దమ్ముంటే నా సవాల్ కు అంగీకరించాలి. కేరళ ప్రజలతోపాటు అక్కడి మీడియాను కోరుతున్నా. వాస్తవాలను తెలుసుకుని ప్రజలకు వివరించాలని విజ్ఞప్తి చేస్తున్నా.

# చెరువుకొమ్ము తండ గ్రామ సర్పంచ్ స్పందించరూ...

- మిషన్ భగీరథ పైపులకు లీకేజీ పట్టించుకోని సర్పంచ్.




**చెన్నారావుపేట ఏప్రిల్ 4 (ప్రజావాణి):**చెన్నారావుపేట మండలంలోని చెరువుకొమ్ము తండలో మిషన్ భగీరథ నీరు వృథా అవుతోంది. గ్రామానికి చెందిన భూక్య దేవేందర్ ఇంటి ముందు ప్రధాన పైపులైన్ లీకేజీ కావడంతో గత కొన్ని రోజులుగా నీరు రోడ్డుపైకి ప్రవహిస్తోందనీ ఈ సమస్యపై స్థానికులు పలుమార్లు గ్రామ సర్పంచ్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందనీ సమస్యను దృష్టికి తీసుకెళ్లాం, కానీ ఇప్పటివరకు ఎవరూ వచ్చి కనీసం పరిశీలించలేదు అని బాధితుడు దేవేందర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒకవైపు తాగునీటి కోసం జనం ఇబ్బంది పడుతుంటే, మరోవైపు ఇలా పైపులు లీకై నీరు వృథా కావడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిలిచిన నీటితో ఆ ప్రాంతమంతా బురదమయంగా మారి దోమలు వ్యాపించే ప్రమాదం ఉందని స్థానికులు భయపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే పైపులైన్ మరమ్మతులు చేపట్టాలని తండా వాసులు డిమాండ్ చేస్తున్నారు...

# అక్రమంగా రవాణా చేస్తున్న రేషన్ బియ్యం పట్టివేత.



**తిరుమలాయపాలెం, ప్రజావాణి, ఏప్రిల్ 4:**ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం కొక్కిరేణి క్రాస్ రోడ్ వద్ద ఈరోజు ఉదయం 06 గంటలకు పోలీసులు నిర్వహించిన వాహనాల తనిఖీల్లో భారీగా రేషన్ బియ్యం అక్రమ రవాణా బయటపడింది.వాహనాల తనిఖీ చేస్తున్న సమయంలో తార్పాలిన్ కప్పి అనుమానాస్పదంగా వెళ్తున్న అశోక్ లేలాండ్ బడా దోస్త్ వాహనాన్ని పోలీసులు ఆపి తనిఖీ చేయగా, అందులో 100 సంచులుగా సుమారు 50 క్వింటాల రేషన్ బియ్యం నిల్వ ఉన్నట్లు గుర్తించారు.వాహనంలో ఉన్న నేరేళ్ల శ్రీకాంత్, ధరావత్ రమేష్, పగిళ్ల గణేష్‌లను అదుపులోకి తీసుకొని విచారించగా, మేడిదపల్లి గ్రామానికి చెందిన రామాచారి ద్వారా ఈ రేషన్ బియ్యాన్ని సేకరించి లోడ్ చేసినట్లు వెల్లడించారు. అనంతరం ఖమ్మం ప్రాంతానికి చెందిన షేక్ నన్నేమియా ద్వారా పెద్ద వ్యాపారులకు అధిక ధరకు అమ్మేందుకు తరలిస్తున్నట్లు తెలిపారు.ఈ మేరకు పోలీసులు 50 క్వింటాల రేషన్ బియ్యం మరియు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. మొత్తం ఐదుగురిపై కేసు నమోదు చేసి, నలుగురిని అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడు రామాచారి పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.ఈ సంఘటనపై మరింత దర్యాప్తు కొనసాగుతోందని ఎస్సై కూచిపూడి జగదీష్ వెల్లడించారు.

# దుమ్ముగూడెం మండలంలోని గిరిజన గ్రామాలలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు పర్యటనలు

- గిరిజన గ్రామాలలో రెండు రోజుల శిక్షణలో భాగంగా గిరిజనుల స్థితిగతులపై, మౌలిక వసతులపై సర్వే
- ప్రభుత్వం ప్రవేశపెట్టే అన్ని సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి గిరిజనులకు అందించాలి
- ప్రొఫెషనరీ ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లకు సహాయ, సహకారాలను అందించిన ఐటీడీఏ పీవో





**భద్రాచలం/మన ప్రజావాణి (ఏప్రిల్ 04):** గిరిజన గ్రామాలలో నెలకొన్న సమస్యలను సాధ్యమైనంతవరకు పరిష్కరించి అన్ని గ్రామాలలో మౌలిక వసతులను కల్పించడానికి కృషి చేస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. శనివారం రోజు సాయంత్రం ఐటిడిఏ సమావేశ మందిరంలో గ్రూప్ వన్ ప్రొఫెషనరీ డిప్యూటీ కలెక్టర్ ల రెండు రోజుల శిక్షణలో భాగంగా శిక్షణ పూర్తి చేసుకున్న డిప్యూటీ కలెక్టర్లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో పోడు భూముల సమస్య చాలావరకు పరిష్కరించామని, గిరిజన రైతులకు ఇందిరా సౌర జల విద్యుత్ పథకము ద్వారా సోలార్ విద్యుత్ అందించడానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని, సోప్ యూనిట్, మిల్లెట్ బిస్కెట్ల యూనిట్, ఇప్ప పువ్వు లడ్లకు సంబంధించిన మహిళలకు ఐటిసి వారి సహకారంతో బ్రాండింగ్ ప్యాకింగ్ డిజైనింగ్ ఏర్పాటు చేశామని, గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వము ప్రవేశపెట్టిన మెనూతోపాటు వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించామని, ఎస్.సి.హెచ్.జి, గిరిజన మహిళలకు ఆర్థికంగా చేయూత అందించడానికి భద్రగిరి మార్ట్ ఏర్పాటు చేశామని, ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే అన్ని సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు సాధ్యమైనంత వరకు అందే విధంగా చూస్తున్నామని అన్నారు.అనంతరం రెండు రోజుల శిక్షణ పూర్తి అయిన సందర్భంగా వారి అనుభవాలను ఐటిడిఏ పిఓకు వివరించారు. ఈ రెండు రోజుల శిక్షణలలో మేము తిరిగిన ప్రతి గ్రామంలో గిరిజనుల నుండి మంచి స్పందన వచ్చిందని, ముఖ్యంగా వికాసం పాఠశాల చిన్నారుల ఆదరణ వారితో కలిసి కూర్చొని అల్పాహారం చేయడం చాలా సంతోషం కలిగిందని, దుమ్ముగూడెం మండలంలోని లింగాపూర్ గ్రామంలో మంచినీటి సమస్య, కొన్ని పాఠశాలలకు పహరి గోడ లేదని, వ్యవసాయం చేసుకునే గిరిజన రైతులకు పొలాలకు నీటి సమస్య ఉందని తెలియజేశారని, అలాగే పిసా యాక్ట్ ప్రకారము గిరిజనులకే ప్రతి పథకాలు అందడం లేదని తెలియజేశారని అన్నారు. ఈ రెండు రోజుల శిక్షణలో చాలావరకు గిరిజనులకు సంబంధించిన అన్ని విషయాలు తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, పివిటిజి అధికారి గన్యా నాయక్, డిటి ఆర్ఓఎఫ్ఆర్ లక్ష్మీనారాయణ, డిఎం జిసిసి సమ్మయ్య, ఏపీవో పవర్ వేణు, ఏవో సున్నం రాంబాబు, జేడీఎం హరికృష్ణ, డిటి ఎల్ టి ఆర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో మాజీ మావోయిస్టు నేత మల్ల రాజిరెడ్డి పర్యటన.




**మంథని,మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 04:**మాజీ మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యులు మల్ల రాజిరెడ్డి మంథని ప్రాంతాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన తన స్వగ్రామం చేరుకొని బంధువులు,కుటుంబ సభ్యులు సన్నిహిత మిత్రులను కలిసి పలు విషయాలపై చర్చించారు. వారి యోగక్షేమాలను తెలుసుకోవడంతో పాటు ప్రాంతీయ పరిస్థితులు, వ్యక్తిగత విషయాలు,పాత జ్ఞాపకాలు గురించి మాట్లాడుకున్నారు.సుదీర్ఘ కాలం తర్వాత మంథని ప్రాంతానికి వచ్చిన మల్ల రాజిరెడ్డి,తనకు పరిచయమైన పలువురిని ఆప్యాయంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా స్థానికులు ఆయనను కలిసి పరస్పరం అభివాదాలు చేసుకున్నారు. బంధుమిత్రులతో కలిసి కూర్చొని కుటుంబ విషయాలు,సామాజిక పరిస్థితులు తదితర అంశాలపై సాధకబాధకాలను తేల్చుకున్నారు.మాజీ మావోయిస్టు నాయకుడిగా ఒకప్పుడు ప్రాధాన్యం పొందిన మల్ల రాజిరెడ్డి ప్రస్తుతం సాధారణ జీవితం గడుపుతూ కుటుంబ సభ్యులు, స్నేహితులతో సమయం గడుపుతున్నారు.

# మీ సేవలు మరింత విస్తరించాలి

- సామాజిక దృక్పథంతో సదర్ శీను సేవలు అమోఘం
- బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ పిలుపు



**కొందుర్గ్ ఏప్రిల్ 04( ప్రజావాణి )** రంగారెడ్డి జిల్లా బీసీ సేన అధ్యక్షుడు సదర్ శీను జన్మదినం సందర్భంగా షాద్‌నగర్ పట్టణ కేంద్రంలోని ఆయన కార్యాలయం సందడి వాతావరణంతో కళకళలాడింది. ఈ సందర్భంగా బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ ప్రత్యేకంగా హాజరై సదర్ శీనుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సదర్ శీను సామాజిక సేవలో చూపిస్తున్న నిబద్ధతను ప్రశంసించారు.బీసీ వర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయం కోసం ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత విస్తృతంగా సేవలు అందించి, మరింత మంది ప్రజలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.సదర్ శీను మాట్లాడుతూ... తనపై చూపుతున్న ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు.బీసీ సేన బలోపేతం కోసం, పేద మరియు బలహీన వర్గాల అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు.జన్మదిన వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. అనంతరం అన్నదానం తదితర సామాజిక సేవలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో బీసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు వరప్రసాద్,బీసీ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి ప్యాట జయ శ్రీకాంత్,మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు సుప్ప ప్రకాష్,బీసీ సేన రంగా రెడ్డి జిల్లా మీడియా అధ్యక్షులు గిరిబాబు,షాబాద్ మండలఅధ్యక్షులు ఒదామర్ల పల్లి, డిప్యూటీ సర్పంచ్ చారి,షాద్నగర్ నియోజకవర్గం యూత్ అధ్యక్షులు పాలాది శ్రీను షాద్నగర్ ఉపాధ్యక్షురాలు పద్మ చౌదర్ గూడా మండల్ ప్రధాన కార్యదర్శి సంధ్య బాలమణి ఫరూక్నగర్ మండలాధ్యక్షుడు రవికుమార్ చౌదర్ గూడా ఉపాధ్యక్షుడు దామోదర్ కోర్ కమిటీ మెంబర్ చిన్న బాలరాజ్ వీరన్న పల్లి సర్పంచ్ వేణు మరియు వివిధ జేఏసీ పెద్దలు, కొందుర్గ్ మండల అధ్యక్షులు ఈరపురం అనిత గౌడ్,కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సదర్ శీనుకు శుభాకాంక్షలు తెలిపారు.

# భూనిర్వాసితులకు న్యాయం చేస్తాం

- నష్ట పరిహారం తో పాటు హెచ్ఎండీఏ పరిధిలో ప్లాట్ ఇవ్వాలి





**షాబాద్, ఏప్రిల్ 04 ( ప్రజావాణి )** రేడియల్ రోడ్డు నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేసేందుకే గ్రామ సభలు నిర్వహిస్తున్నామని జిల్లా అడిషనల్ కలెక్టర్(అదనపు పాలనాధికారి) చంద్రారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని షాబాద్, కేశగూడ,ముద్దెంగూడ, సంకెపల్లిగూడ, నాగర్‌కుంట గ్రామాల్లో భూ నిర్వాసితులకు పునరావాసం,పునరుపాధి కల్పించేందుకు ఆయన ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. భూమినే జీవనాధారంగా నమ్ముకుని బతుకుతున్న తమకు ప్రభుత్వం ఎకరాకు 80 లక్షల నుంచి కోటి రూపాయల వరకు పరిహారం అందించడంతో పాటు హెచ్ఎండీఏ పరిధిలో ప్లాట్‌ను కేటాయించాలని రైతులు డిమాండ్ చేశారు. రైతులు భూసేకరణకు సానుకూలంగా స్పందిస్తే ప్రభుత్వం కూడా వారికి తగిన పరిహారం అందించి న్యాయం చేస్తుందని అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఆర్డీవో పార్థసింహా రెడ్డి, తహసీల్దార్ అన్వర్, సదరు గ్రామాల సర్పంచులు అశోక్, లావణ్య చెన్నయ్య,పర్వేద నర్సింహులు, మల్లయ్య, ఒగ్గు రాజు, భూనిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

# చిలపాక పోషమ్మ మృతి పట్ల పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి సంతాపం



**చెన్నారావుపేట ఏప్రిల్ 04 (ప్రజావాణి):** మండలంలోని ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ చిలపాక అనిత అత్తమ్మ చిలపాక మొగిలి తల్లి పోషమ్మ ఇటీవల మరణించగా శనివారం వారి కుటుంబాన్ని మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా పోషమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శోకసప్తప్త కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆ కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటామని ఆమె భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ చింతకింది వంశీ, గ్రామ పార్టీ అధ్యక్షుడు అందే వెంకట్రాములు, ఉపసర్పంచ్ మంతుర్తి అన్వేష్, మాజీ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చెరుకుపల్లి విజేందర్ రెడ్డి,వార్డు మెంబర్ నవీండ్ల అనిల్, సీనియర్ నాయకులు ఉడుగుల సాంబయ్య, వట్టే మధుకర్, ఎండీ షరీఫ్, ఎండీ యాకూబ్, కాసాని కుమార్, చిలపాక బాబు, యాకయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను నిర్మూలించాలి.

- సిడిపిఓ నిర్మల.



**తవణంపల్లి ఏప్రిల్ 4 ప్రజావాణి :** తవణంపల్లి మండల కేంద్రంలోని కొత్త గొల్లపల్లి గ్రామం నందు బాల్య వివాహాలు, కౌమార గర్భాల నివారణపై కళాజాత ఆధారిత సాంస్కృతిక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో బాల్య వివాహాలు కౌమార గర్భాల నివారణపై, కళాజాత అదారిత సాంస్కృతిక, అవగాహన కార్యక్రమాన్ని కొత్త గొల్లపల్లి గ్రామం నందు ఐసిడిఎస్ ప్రాజెక్టు సి డి.పి.ఓ నిర్మల సౌజన్యంతో ఆశ కళాబృందం చే అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సి.డి.పి.ఓ నిర్మల మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం, చేయించడం చట్టరీత్యా నేరమని, ఇందుకు పాల్పడే వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. మరియు వివాహ వయసు అమ్మాయిలకు 18 అబ్బాయిలకు 21 సంవత్సరాలు దాటిన అప్పుడే వివాహాలు జరిపించాలని లేకుంటే చర్యలు తప్పవని, వీటిని తెలుసుకొని సకాలంలో జాగ్రత్తపడి తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని తెలియజేశారు. బాల్య వివాహాల రహిత గ్రామాల కొరకు కళాజాత బృందం చే బాల్య వివాహాల పైన సాంస్కృతిక అవగాహన పాటలతో చైతన్య పరుస్తూ, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆశా కళాబృందం చిత్తూరు ఉమ్మడి జిల్లా ప్రధాన జానపద కళాకారుడు కలకట్ల రెడ్డప్ప బాల్య వివాహాల పైన చైతన్య గీతాలు పాడి ప్రజలలో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరత్న, కళాబృందం అనంత కుమార్, పార్థసారథి, గుర్రప్ప, సుబ్రహ్మణ్యం, మరియు అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, గ్రామ పెద్దలు, మహిళలు, విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాజీ వార్డు సభ్యురాలు మేడి హైమ మృతి

- కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



**చెన్నరావుపేట ఏప్రిల్ 04 (ప్రజావాణి)** చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ 9వ వార్డు మాజీ సభ్యురాలు మేడి హైమ (45) అనారోగ్యంతో శుక్రవారం మరణించారు. ఆమె మృతి పట్ల స్థానిక రాజకీయ నాయకులు, గ్రామస్తులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.విషయం తెలుసుకున్న మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న, మాజీ జడ్పీటీసీ పత్తినాయక్ శనివారం ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె భర్త సుధాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్, పీఏసీఎస్ చైర్మన్ మురహరి రవి, మాజీ ఎంపీటీసీ కదారి సాయిలు, మండల నాయకులు ఎర్ర మల్లారెడ్డి, కడుదూరి సంపత్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు నార్లపురం ఐలయ్య, ఉపాధ్యక్షులు పల్లకొండ తిరుపతి, అన్న రమేష్, మండల యూత్ ఉపాధ్యక్షులు మరాఠి రాజు, 8వ వార్డు సభ్యురాలు అమ్మ రాశి మహేందర్, 9వ వార్డు సభ్యులు సౌరపు వెంకన్న, సొసైటీ మాజీ డైరెక్టర్లు ముస్కు ఐలయ్య, మల్లాడి వీరారెడ్డి, గ్రామ యూత్ ప్రెసిడెంట్ మురహరి రంజిత్, మరాఠి రవి, మంగళగిరి సదయ్య, సిద్ధన రమేష్, కాట్ల రాములు, మేడి సతీష్, నాంపల్లి రాజు, అమ్మ రవి, మేడి రమేష్, మరాఠి సంపత్, అర్శ మహేందర్, సముద్రాల యాకయ్య, అమ్మ వినోద్, సౌరపు రమేష్ తదితరులు పాల్గొన్నారు

# నేడు నసురుల్లాబాద్ మండల లో హిందూ సమ్మేళన సభ:




**నసురుల్లాబాద్ ఏప్రిల్ 5 (ప్రజావాణి)** నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో రేపు ఆదివారం రోజున రామాలయం లో విరాట్ హిందూ సమ్మేళనం సభ ఘనంగా నిర్వహించబడుతుంది. ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి బిచ్కుంద నుండి సద్గురు సోమయ్య అప్ప స్వామీజీ విచ్చేస్తున్నారు. ఉదయం 8 గంటలకు నస్రుల్లాబాద్ ఎక్స్ రోడ్ నుండి రామాలయం వరకు భారీగా బైక్ ర్యాలీ నిర్వహించబడుతుంది. మహిళా సోదరిమణులు మంగళ హారతులు, కోలాటలతో స్వాగతం సుస్వాగతం పలుకుతున్నారు. కార్యక్రమం విశేషాలు. హనుమాన్ చాలీసా పారాయణం భరత నాట్యం, సంస్కృతి కార్యక్రమంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. అనంతరం మహా అన్నప్రసాధ వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల సోదరులు సోదరిమణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మనవి. జై శ్రీరామ్ జై శ్రీరామ్,

# సింగరేణిలో సహజ మరణానికి పది లక్షల ఉచిత బీమా

- యాజమాన్యం చొరవతో యూనియన్ బ్యాంక్ నిర్ణయం

**రామగుండం,మన సమగ్ర ప్రజావాణి 04:** ఈ నెల ఒకటవ తేదీ నుండి అమలు సింగరేణి భవన్,ఏప్రిల్ 2026ఇప్పటివరకు సింగరేణిలో కోటి రూపాయల ప్రమాద బీమా పథకాన్ని అమలు చేస్తున్న యూనియన్ బ్యాంక్ సింగరేణి యాజమాన్యం చేసిన సూచనల మేరకు, సహజ మరణం చెందిన కార్మికులకు కూడా ఉచిత బీమా సౌకర్యాన్ని కల్పించాలని నిర్ణయించింది. యూనియన్ బ్యాంకులో కార్పోరేట్ శాలరీ అకౌంటు కలిగి ఉన్న కార్మికులు, అధికారులు ఎవరైనా సరే మృతి చెందినట్లయితే వారికి పది లక్షల రూపాయల బీమా సౌకర్యాన్ని వర్తింప జేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు సింగరేణి సంస్థకు బ్యాంకు యాజమాన్యం తెలియజేసింది.సింగరేణి సంస్థ ఛైర్మన్,ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశాల మేరకు డైరెక్టర్ పర్సనల్ మరియు ఫైనాన్సు గౌతమ్ పోట్రు ప్రత్యేక చొరవ ఫలితంగా.. యూనియన్ బ్యాంకు యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకుంది.ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి అమలులోకి రానున్నట్లు బ్యాంకు యాజమాన్యం పేర్కొంది.2024 లో రాష్ట్ర ప్రభుత్వం చొరవతో సింగరేణి కార్మికులకు ఉచిత కోటి రూపాయల ప్రమాద బీమా పథకాన్ని యూనియన్ బ్యాంకు అమలు జరిపింది.ఈ ఒప్పందానికి కొనసాగింపుగా సహజ మరణానికి కూడా పది లక్షల రూపాయల బీమాను వర్తింపజేస్తూ..నిర్ణయించినట్లు యూనియన్ బ్యాంకు అధికారులు పేర్కొన్నారు.ఇతర ఇన్సూరెన్స్ కంపెనీలలో పది లక్షల బీమా పాలసీ తీసుకోవాలంటే నెలకు కనీసం ఐదు వేలకు పైగా చెల్లించాల్సి ఉంటుంది.అయితే సింగరేణి యాజమాన్యం తీసుకున్న ప్రత్యేక చొరవ వల్ల ఒక్క పైసా కూడా చెల్లించాల్సిన అవసరం లేకుండా యూనియన్ బ్యాంకు సహజ మరణానికి పది లక్షల బీమా పథకాన్ని అమలు జరిపింది. దీనిపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతున్నది.కాగా సింగరేణి సంస్థలో కోటి రూపాయల ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని అమలు జరుపుతున్న ఇతర బ్యాంకులు కూడా ఇదే విధంగా సహజ మరణానికి కూడా బీమా సౌకర్యాన్ని వర్తింప జేసే విధంగా సింగరేణి యాజమాన్యం చొరవ తీసుకుంటోంది.

# డివిజన్ స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉప్పరపల్లి విద్యార్థులను అభినందించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి

**-ఉపన్యాస పోటీల్లో ప్రథమ బహుమతి సాధించిన ఉప్పరపల్లి హైస్కూల్ విద్యార్థిని మహమ్మద్ అర్ఫిన్...**

**నర్సంపేట: 4 ఏప్రిల్**

నర్సంపేట పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన నర్సంపేట డివిజన్ స్థాయి జాతీయ భాష దినోత్సవ వేడుకల్లో చెన్నారావుపేట మండలం, ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని హెచ్ఎం తేజావత్ జయ తెలిపారు.భారతీయ భాషా దినోత్సవం నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో ఆరవ తరగతి విద్యార్థి మహమ్మద్ అర్ఫిన్ ప్రథమ బహుమతి పొందిందని, నృత్యంలో ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించారని తెలిపారు. వీరికి గైడ్ టీచరుగా హిందీ ఉపాధ్యాయురాలు రమాదేవి వ్యవహరించిందన్నారు. వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి బి.రంగయ్య నాయుడు




సిఎంఓ డాక్టర్ కట్ల శ్రీనివాస్, ఏఎంవో యు.సుజన్ తేజ, డిసిఇబి సెక్రెటరీ గారె కృష్ణమూర్తి, ఉల్లాస్ కోఆర్డినేటర్ సిహెచ్ నాగేశ్వరరావు, నర్సంపేట ఎంఈఓ కొర్ర సారయ్య చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగిందన్నారు.హెచ్ఎం జయ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులను మరియు గైడ్ టీచర్ రమాదేవిని అభినందించారు.

# అక్రమ మైనింగ్ తవ్వకాలపై ఆర్టీ ఐ ఛానల్,, 2026జనవరి 01న న్యూస్ కు,స్పందన....

- అనుమతులు లేకుండా చారిగాం అక్రమ మైనింగ్
- తవ్వాకలపై తూ తూ మంత్రాంగ సర్వే నిర్వహించిన...
- మైనింగ్ శాఖ ఏ డి, ఎం సి సర్వేయ్యేర్లు......

**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :ఏప్రిల్ 04,**

కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా, సిర్పూర్ నియోజకవర్గం కాగజ్ నగర్ మండలంలోని చారిగాం గ్రామములో అనుమతులు లేకుండా,అక్రమ మట్టి తవ్వాకాలపై,లేండుగురే శ్యాం రావు మీడియా తో మాట్లాడుతూ,కాగజ్ నగర్ పట్టణ సమీపన రెండు, మూడు కిలోమీటర్లదూరంలో గల చారిగాం గ్రామసమీపంలో 20ఎకరాలతో పెద్ద ఎత్తనమట్టి గుట్ట ఉన్నది ,ఇట్టి మట్టిని కొంతమంది నాయకులు, రాజకీయ అండతో, ఒక ప్రజాప్రతినిధి ప్రోద్భాలంతో, 40మీటర్ లోతోతో ఉన్న మట్టినిజేసీబీ తో తవ్వకాలు జరిపి అమ్ముకుంటున్నారు.రెవిన్యూ, పోలీస్, మైనింగ్ శాఖ అధికారుల అనుమతులు లేకుండా దాదాపు గత 10సంవత్సరాలనుండిమట్టి తవ్వకాలు జరుగుతున్నాయని గ్రామస్తులు తెలిపారు.తవ్వకాలు జరిపిన మట్టిని కాగజ్ నగర్ పట్టణ వాసులకు అవసరం ఉన్నవారికి అమ్ముకొని



సొమ్ముచేసుకుంటున్నారు.అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపి మట్టి మాఫియావారు కోట్లు సంపాదించు కుంటున్నారు. ఇట్టి విషయం పై,3సార్లు తహసీల్దార్, 3సార్లు సబ్ కలెక్టర్, 3సార్లు కలెక్టర్ కు,ఒకసారి ఎస్పీ కు పిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని,జిల్లా ఎస్పీ అధికారి సానుకూలంగా స్పందించారు.మైనింగ్ శాఖ ఏ డి, ఎం సి, సర్వేయర్లు వచ్చి తూ తూ మంత్రాంగా సర్వే చెసి వెళ్లారని, .ప్రజాదన్నన్నిదోచుకుంటు, ప్రభుత్వ అదాయానికి గండి కొడుతున్న మాఫియా పై చర్యలు తీసుకోవాలని అన్నారు.అధికారులు జేసీబీ ని పంచనామా చెసి తూ,తూ మంత్రాంగ పెనాల్టీ తీసుకోని మైనింగ్ శాఖ అధికారులు వదిలి వేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.మట్టి మాఫియా పై చర్యలు తీసుకోనని యెడల,కాగజ్ నగర్ పట్టణ ప్రాంత, పరిసర ప్రాంతాల వారు ఆందోళన కార్యక్రమాలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామనిడిమాండ్ చేశారు. మాఫియా వారు ఇప్పటివరకు వరకుఎంత సంపాదించారో, అంత సొమ్ము ప్రభుత్వ అదాయానికి ఖజానాకుచేరే వరకు విడిచి పెట్టే ప్రశక్తే లేదని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# కేసీఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి దురదృష్టకరం.. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం..!

**గజ్వేల్:** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ స్థాపక అధ్యక్షులు కె. చంద్రశేఖర్ రావు (ఖజ=) క్యాంప్ కార్యాలయంపై జరిగిన దాడి ఘటన అత్యంత దురదృష్టకరమైనదని బీఆర్ఎస్ గ్లోబల్ ఎన్ఆర్ఐ అధ్యక్షులు మహేష్ బిగాల అన్నారు. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమైన ఈ దాడిని మీడియా ప్రకటనలో ఆయన తీవ్రంగా ఖండించారు.ఇటీవల గజ్వేల్ ప్రాంతంలో రాజకీయ ఉద్రిక్తతల సమయంలో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు గుంపుగా కేసీఆర్ క్యాంప్ కార్యాలయంలోకి చొరబడి అద్దాలను పగులగొట్టిన ఘటనను ఉపేక్షించరాదని మహేశ్ బిగాల అన్నారు.. పూల కుండీలను చిందరవందర చేయడం.. కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేయడం వంటి హింసాత్మక చర్యలకు పాల్పడడాన్ని ఆయన ఖండించారు. బీఆర్ఎస్ అధినేత క్యాంపు కార్యాలయంలోకి ప్రవేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని పెట్టడం వంటి చర్యలు పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చాయని,ప్రపంచవ్యాప్తంగా ఉన్న బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సభ్యుల తరపున ఈ ఘటనను ఖండిస్తున్నానని మహేశ్ బిగాల తెలిపారు. రాజకీయ విభేదాలు ఉంటే అవి



చర్చల ద్వారా, చట్టబద్ధ మార్గాల్లో పరిష్కరించుకోవాలిగానీ, హింసాత్మక చర్యల ద్వారా కాదని ఆయన కాంగ్రెస్ నేతలకు హితవు పలికారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని తక్షణమే గుర్తించి, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవడం అత్యవసరమని, అలాగే గజ్వేల్ ప్రాంతంలో శాంతి భద్రతలను కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ గ్లోబల్ ఎన్ఆర్ఐ అధ్యక్షులు సూచించారు. కాంగ్రెస్ దాడుల నేపథ్యంల ప్రజల్లో భయాందోళనలు తొలగించాలని ఆయన పోలీసులకు, అధికారులకు విజ్ఞప్తి చేసిన ఆయన ప్రజాస్వామ్యాన్ని కాపాడటం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.



# స్వదేశానికి వెళ్లిన సన్‌రైజర్స్ ఆటగాడు ప్యాట్ కమిన్స్

పాట్ కమిన్స్ గత కొంతకాలంగా వెన్నునొప్పితో సతమతమవుతున్నాడు. ఈ గాయం కారణంగానే ఆయన గతేడాది యాషెస్ సిరీస్‌తో పాటు టీ20 ప్రపంచకప్‌కు కూడా దూరమయ్యాడు. ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే తాను మొదటి సగం మ్యాచ్‌లకు అందుబాటులో ఉండనని కమిన్స్ స్పష్టం చేశాడు. ప్రస్తుతం నెట్స్‌లో బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తున్నప్పటికీ, పూర్తిస్థాయిలో బరిలోకి దిగేందుకు ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు నుంచి అనుమతి లభించలేదు. దీంతో తుది స్కాన్, ఫిట్‌నెస్ క్లియరెన్స్ కోసం ఆయన స్వదేశానికి వెళ్లాల్సి వచ్చింది. దీంతో హైదరాబాద్ జట్టుకు భారీ షాక్ తగలనుంది. కమిన్స్ గైర్హాజరీలో విధ్వంసకర బ్యాటర్ ఇషాన్ కిషన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. కిషన్ సారథ్యంలో హైదరాబాద్ ఈ సీజన్ మొదటి మ్యాచ్‌లో బెంగళూరు చేతిలో ఓడిపోయినప్పటికీ, రెండో మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌పై 65 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించి ఫామ్‌లోకి వచ్చింది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో ఉన్న హైదరాబాద్, తన తదుపరి మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌తో తలపడనుంది. కమిన్స్ తిరిగి వచ్చే వరకు కిషనే జట్టును నడిపించనున్నాడు. తాజా సమాచారం ప్రకారం, ఆస్ట్రేలియాలో జరిగే వైద్య పరీక్షల్లో కమిన్స్ ఫిట్‌గా ఉన్నట్లు తేలితేనే ఆయన తిరిగి భారత్‌కు వచ్చే అవకాశం ఉంది. ఏప్రిల్ 17 నాటికి ఆయన మళ్ళీ జట్టుతో కలిసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఒకవేళ స్కాన్ నివేదికలు ప్రతికూలంగా వస్తే, ఈ సీజన్ మొత్తానికి ఆయన దూరం కావచ్చు. కమిన్స్ లేని పక్షంలో జట్టులో విదేశీ ఆటగాళ్లుగా ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్, ఇషాన్ మలింగ వంటి వారు కీలకం కానున్నాడు. పాట్ కమిన్స్ కేవలం అద్భుతమైన బౌలర్ మాత్రమే కాదు, చతురత కలిగిన నాయకుడు కూడా. గత సీజన్‌లో జట్టును ముందుండి నడిపించిన ఆయన అనుభవం ఇప్పుడు సన్‌రైజర్స్‌కు ఎంతో అవసరం. అయితే ఇషాన్ కిషన్ నాయకత్వంలో యువ ఆటగాళ్లు రాణిస్తుండటం జట్టుకు సానుకూల అంశం. రేపు రాజీవ్ గాంధీ స్టేడియంలో లక్నోతో జరిగే మ్యాచ్‌లో హైదరాబాద్ విజయం సాధించి పాయింట్ల పట్టికలో ముందుకు వెళ్లాలని పట్టుదలగా ఉంది.

# నువ్వే చెప్పు నేను ఓవర్సీస్ ప్లేయర్‌నా...

**● నాగ్స్‌ను రివర్స్‌లో ప్రశ్నించిన విరాట్**



ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఏ జట్టైనా అత్యధికంగా నలుగురు ఓవర్సీస్ (ఫారిన్) ప్లేయర్లతోనే బరిలోకి దిగాలి. అంతకంటే ఒక్క ప్లేయర్‌ను కూడా మ్యాచ్‌లో ఆడేందుకు అనుమతించరు. ఐపీఎల్‌లో ఫారిన్ ప్లేయర్ల విషయంలో ఉన్న నిబంధన ఇది. ఈ రూల్ తొలి సీజన్ నుంచే కొనసాగుతూ వస్తోంది. అయితే ప్రస్తుత సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు మాత్రం ఐదుగురు ఓవర్సీస్ ప్లేయర్లతో ఆడుతోందని సోషల్ మీడియాలో నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు. దీనిపై బెంగళూరు కమెడియన్ మిస్టర్ నాగ్స్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని వివరణ అడిగాడు. కొంతకాలంగా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ టీమ్‌ఇండియాకు మ్యాచ్‌లు లేని సమయంలో లండన్‌కు వెళ్లిపోతున్నాడు. అతడు కుటుంబంతో కలిసి అక్కడే ఉంటున్నాడు. భార్య అనుష్క శర్మ, పిల్లలతో కలిసి విరాట్ లండన్ వీధుల్లో చక్కర్లు కొడుతున్న వీడియోలు సైతం అప్పుడప్పుడు సోషల్ మీడియాలో వస్తుంటాయి. దీంతో విరాట్ ఎక్కువగా సమయం లండన్‌లోనే గడుపుతుండడంతో అతడు ఓవర్సీస్ ప్లేయర్ అయిపోయాడంటూ ఫ్యాన్స్ ఫన్నీగా మీమ్స్ చేస్తున్నారు. అందుకే ఆర్సీబీ ఐదుగురు ఓవర్సీస్ ప్లేయర్లతో బరిలోకి దిగుతుందంటూ సెటైర్లు పేలుస్తున్నారు. దీని గురించే ఆర్సీబీ ఇన్‌సైడర్ షో లో విరాట్‌ను నాగ్స్ అడిగాడు. 'ఆర్సీబీ టీమ్ ఐదుగురు ప్లేయర్లతో ఆడుతుందని నెటిజన్లు అంటున్నారు. వాళ్లు అలా ఎందుకు అంటున్నారో నాకు అర్థం కావడం లేదు. వాళ్లు ఏం చెప్పాలనుకుంటున్నారు' అని నాగ్స్ అడగ్గా, విరాట్ ఒక్కసారిగా నవ్వేశాడు. 'నాకు కూడా తెలియదు. అయినా ఈ ప్రశ్న నన్ను ఎందుకు అడుతున్నావ్ అది ఫారిన్ ప్లేయర్లను అడుగు. నేను ఫారిన్ ప్లేయర్ కాదు. నువ్వే చెప్పు నేను ఓవర్సీస్ ప్లేయర్‌నా' అని రివర్స్‌లో నాగ్స్‌ను విరాట్ అడిగాడు. దీనికి 'కచ్చితంగా కాదు' అని అతడు రిప్లై ఇచ్చాడు. ఈ వీడియోను ఆర్సీబీ తమ సోషల్ మీడియాలో షేర్ చేసింది. దీనికి ఫన్నీ కామెంట్లు వస్తున్నాయి. ఫ్యామిలీతో లండన్‌లోనే ఉంటున్న కారణంగా ఐపీఎల్‌లోనూ ఆర్సీబీ మ్యాచ్‌ల మధ్య ఎక్కువగా గ్యాప్ వస్తే తనను అక్కడికే పంపించాలని ఫ్రాంచైజీని విరాట్ కోరినట్లు ప్రచారం సాగుతోంది. ఇందుకోసం స్పెషల్ ఫ్లైట్ ఏర్పాటు చేయాలని విరాట్ అడిగితే, ఫ్రాంచైజీ కూడా ఓకే చెప్పిందని వార్తలు వచ్చాయి. అయితే అవన్నీ ఫేక్ అని విరాట్ కొట్టిపారేశాడు. అలాంటిదేమీ లేదని అన్నాడు. మిస్టర్ నాగ్ బెంగళురుకు చెందిన ఒక కమెడియన్. అతని అసలు పేరు డానిష్ సెయిట్ అలియాస్ డానీ. ఎదుటివారిని నొప్పించకుండా నవ్వించడం నాగ్స్ స్పెషాలిటీ. అతడు కొన్నేళ్లుగా ఐపీఎల్‌లో అర్సీబీకో ట్రావెల్ చేస్తున్నాడు. ప్రతీ సీజన్‌లో ఆర్సీబీ ప్లేయర్లతో ముఖ్యంగా విరాట్ కోహ్లీతో ఇలాంటి ఫన్నీ చిట్ చాట్ నిర్వహిస్తుంటాడు. ఈ క్రమంలోనే ఇద్దరి మధ్య మంచి బాండింగ్ ఏర్పడింది.

# సమీర్ రిజ్వీ విధ్వంసం.. ముంబైని చిత్తుగా ఓడించిన ఢిల్లీ..!



పంతొమ్మిదో సీజన్‌లో ఇంప్యాక్ట్ సబ్ సమీర్ రిజ్వీ(90) జోరుతో ఢిల్లీ క్యాపిటల్స్ వరసగా రెండో విజయంతో మురిసింది. సొంత మైదానంలో రిజ్వీ దూకుడు ముందు ముంబై ఇండియన్స్ బౌలర్లు తేలిపోగా.. 163 పరుగుల లక్ష్యాన్ని ఢిల్లీ ఉఫ్‌మనిపించింది. ఆరంభంలోనే రెండు వికెట్లు పడినా ఒత్తిడికి లోనవ్వని రిజ్వీ ఓపెనర్ పథుమ్ నిశాంక(44)తో కలిసి జట్టు విజయానికి బాటలు వేశాడు. ఈ హిట్టర్‌కు డేవిడ్ మిల్లర్(21 నాటౌట్) మెరుపులు తోడవ్వగా.. 18.1 ఓవరల్లోనే మ్యాచ్‌ను ముగించింది ఢిల్లీ. ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో ఛేజింగ్ జట్లు విజయదుంధుబి మోగిస్తున్నాయి. తమ సొంత ఇలాకాఆరుణ్ జైట్లీ స్టేడియంలో పంజా విసిరిన ఢిల్లీ క్యాపిటల్స్ పటిష్టమైన ముంబై ఇండియన్స్‌ను చిత్తుగా ఓడించింది. తొలుత ప్రత్యర్ధిని 163కే కట్టడి చేసింది ఢిల్లీ.



# ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌లో గుజరాత్‌కు చుక్కెదురు.. రాజస్థాన్‌కు రెండో విజయం..!



ఐపీఎల్‌లో ఏకపక్ష మ్యాచ్‌లతో విసిగిపోయిన అభిమానులను ఉత్కంఠ పోరు అలరించింది. భారీ స్కోర్ల పోరులో ఆఖరి ఓవర్ వరకూ ఆధిపత్యం చేతులు మారుతూ వచ్చిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌నే విజయం వరించింది. 211 పరుగుల ఛేదనలో సాయి సుదర్శన్(73) మెరుపులతో గెలుపు దిశగా సాగిన గుజరాత్ టైటాన్స్‌ను లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్(4-41)దెబ్బతీశాడు. చివరి ఓవర్లో ఆ జట్టు గెలవాలంటే 10 చేయల్సి రాగా.. తుషార్ దేశ్‌పాండే అద్భుతంగా బౌలింగ్ చేసి రాజస్థాన్‌ను గెలిపించాడు. యార్కర్లతో గుజరాత్ బ్యాటర్లను నిలువరించిన ఈ కుర్రాడు 4 పరుగులే ఇవ్వడంతో రియాన్ పరాగ్ సేన వరుసగా రెండో విక్టరీ కొట్టింది.ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ రెండో విజయంతో మురిసింది. భారీ స్కోర్‌తో గుజరాత్ టైటాన్స్‌కు సవాల్ విసిరిన రాజస్థాన్ బౌలర్ల విజృంభణతో మ్యాచ్‌ను కాపాడుకుంది. భారీ ఛేదనను దూకుడుగా ఆరంభించిన గుజరాత్ టైటాన్స్.. ఊహించని విధంగా తడబడింది. ఓపెనర్లు సాయి సుదర్శన్(73), కుషగ్ర(18)లు తొలి వికెట్‌కు 78 పరుగులు జోడించి గెలుపు దిశగా నడిపారు. కానీ, కుషగ్రను ఔట్ చేసి బ్రేకివ్వగా.. అర్ధ శతకంత తర్వాత సుదర్శన్ వెనుదిరిగాడు.

# సంజు శాంసన్‌కు కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ మద్దతు

ఐపీఎల్ 2026 సీజన్లో సీఎస్కే తరఫున ఆడుతున్న సంజు శాంసన్ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విఫలమవ్వడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాజస్థాన్ రాయల్స్ నుంచి భారీ అంచనాలతో చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి వచ్చిన సంజు శాంసన్.. ఇప్పటివరకు ఆడిన రెండు ఇన్నింగ్స్‌లలో కేవలం 6, 7 పరుగులు మాత్రమే చేసి నిరాశపరిచాడు. 2026 టీ20 ప్రపంచ కప్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచిన ప్లేయర్ ఇలా వరుసగా విఫలమవ్వడంతో అభిమానుల నుంచి ఒత్తిడి పెరుగుతోంది. అయితే జట్టు హెడ్ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ మాత్రం తమ ఆటగాడికి పూర్తి మద్దతుగా నిలిచారు. మీడియా సమావేశంలో సంజు శాంసన్ ఫామ్ గురించి అడిగిన ప్రశ్నపై స్టీఫెన్ ఫ్లెమింగ్ స్పందిస్తూ.. విమర్శకులకు గట్టి సమాధానం ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ.. " టీ20 క్రికెట్లో ప్రతి మ్యాచ్‌లోనూ పరుగులు సాధించడం సాధ్యం కాదు. సంజు శాంసన్ ప్రస్తుతం మంచి ఫామ్‌లోనే ఉన్నాడు. నెట్స్‌లో సంజు అద్భుతంగా ప్రాక్టీస్ చేస్తున్నాడు. కేవలం రెండు ఇన్నింగ్స్‌ల ఆధారంగా సంజు శాంసన్ సామర్థ్యాన్ని తక్కువగా అంచనా వేయలేం. ఒక్కసారి అతను ఫామ్ అందుకుంటే మ్యాచ్ విన్నర్‌గా నిలుస్తాడు. కాబట్టి సంజు శాంసన్ ఫామ్ గురించి మాకు ఎలాంటి ఆందోళన లేదు" అని స్టీఫెన్ ఫ్లెమింగ్ స్పష్టం చేశాడు. గణాంకాలను పరిశీలిస్తే.. చెన్నైలోని చెపాక్ స్టేడియంలో సంజు శాంసన్ రికార్డు అంత ఆశాజనకంగా లేదు. ఈ స్టేడియంలో ఇప్పటివరకు 6 ఇన్నింగ్స్‌లలో సంజు శాంసన్ కేవలం 66 పరుగులు మాత్రమే చేశాడు. ఇక్కడ సంజు శాంసన్ సగటు 11 కాగా.. స్ట్రైక్ రేట్ 100గా ఉంది. ఐపీఎల్‌లో కనీసం 5 ఇన్నింగ్స్‌లు ఆడిన స్టేడియాల్లో సంజు శాంసన్‌కు ఇదే అత్యల్ప సగటు కావడం గమనార్హం. అయినప్పటికీ.. సీజన్లో ఇంకా చాలా మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయని.. సంజు శాంసన్ ఖచ్చితంగా పుంజుకుంటాడని సీఎస్కే యాజమాన్యం ధీమా వ్యక్తం చేస్తోంది. గత సీజన్లో పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్.. ఈ సీజన్లో కూడా ఆరంభంలోనే వరుసగా రెండు ఓటములను చవిచూసింది. రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్ జట్లతో జరిగిన మ్యాచ్‌ల్లో ఓటమి పాలైన సీఎస్కే.. ఇప్పుడు



# ఆర్చర్‌కు చుక్కలు చూపించిన వైభవ్ సూర్యవంశీ

ఐపీఎల్ 2026 సీజన్లో ప్రస్తుతం క్రికెట్ అభిమానులందరి నోటో వినిపిస్తున్న ఒకే ఒక్క పేరు యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ. కేవలం 15 ఏళ్ల వయసులోనే దిగ్గజ బౌలర్లను తన బ్యాటింగ్ పవర్‌తో భయపెడుతున్న ఈ రాజస్థాన్ రాయల్స్ 'వండర్ బాయ్' నేడు గుజరాత్ టైటాన్స్‌తో జరగబోయే కీలక పోరుకు ముందు నెట్స్‌లో బీభత్సం సృష్టించాడు. వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ శైలి చూస్తుంటే.. అప్పుడే అంతర్జాతీయ స్థాయి అనుభవం ఉన్న ఆటగాడిలా కనిపిస్తున్నాడని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఓ 46 సెకన్ల వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఇందులో ఇంగ్లాండ్ స్టార్ పేసర్ ప్రపంచంలోని అత్యంత వేగవంతమైన బౌలర్లలో ఒకరైన జోఫ్రా ఆర్చర్ వేస్తున్న నిప్పులు చెరిగే బంతులను వైభవ్ ఏమాత్రం తడబడకుండా ఎదుర్కోవడం విశేషం. సాధారణంగా జోఫ్రా ఆర్చర్ వేగానికి దిగ్గజ బ్యాటర్లే డిఫెన్స్‌లో పడతారు. కానీ వైభవ్ సూర్యవంశీ మాత్రం క్రీజులో నిలబడి భారీ సిక్సర్లు, క్లాసీ ఫోర్లతో విరుచుకుపడ్డాడు. ఈ వీడియో చూసిన అభిమానులు.. జోఫ్రా ఆర్చర్‌నే వదలని ఈ



కుర్రాడిని ఆపడం ఎవరి తరమని చర్చించుకుంటున్నారు. ఈ సీజన్ తొలి మ్యాచ్‌లోనే సీఎస్కే బౌలర్లపై వైభవ్ సూర్యవంశీ సృష్టించిన విధ్వంసం అంతా ఇంతా కాదు. కేవలం 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుని.. ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ సాధించిన ఆటగాళ్లలో ఒకడిగా నిలిచాడు. ఆ మ్యాచ్‌లో 305.88 అద్భుతమైన స్ట్రైక్ రేట్‌తో కేవలం 17 బంతుల్లో 52 పరుగులు సాధించి రాజస్థాన్ రాయల్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. వైభవ్ ఇన్నింగ్స్‌లో 4 ఫోర్లు, 5 కళ్లు చెదిరే సిక్సర్లు ఉండటం గమనార్హం.వైభవ్ సూర్యవంశీ 2025లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. ఇప్పటివరకు ఆడిన కేవలం 8 మ్యాచ్‌ల్లోనే వైభవ్ 304 పరుగులు సాధించి అందరి దృష్టిని ఆకర్షించాడు. వైభవ్ సూర్యవంశీ స్ట్రైక్ రేట్ 218.70గా ఉందంటేనే అతని దూకుడు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఐపీఎల్ చరిత్రలో సెంచరీ సాధించిన అతి పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించడమే కాకుండా.. కేవలం 35 బంతుల్లోనే గుజరాత్ టైటాన్స్‌పై గతంలో సెంచరీ బాది, లీగ్ చరిత్రలో రెండో వేగవంతమైన సెంచరీ రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా గుజరాత్ టైటాన్స్ జట్టుతో జరగబోయే మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ మరోసారి తన బ్యాట్‌తో మ్యాజిక్ చేస్తాడేమో చూడాలి.

# ఐపీఎల్‌లో పోటీ అత్యంత కఠినంగా ఉంటుంది

**● ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ మహేళ జయవర్ధనే**

ఐపీఎల్‌లో తమ జట్టు ఐదు టైటిల్స్ గెలిచిందని, కొన్ని జట్లు ఇంకా ఒక్క ట్రోఫీ కూడా అందుకోలేదని ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ మహేళ జయవర్ధనే అన్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌కు ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశాడు. గత ఐదేళ్లుగా ముంబై టైటిల్ గెలవలేదు. ఈ విషయాన్ని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. కొన్ని జట్లు ఒక్క టైటిల్ కూడా గెలవలేదని గుర్తు చేశాడు. ఐపీఎల్ 2020 సీజన్‌లో విజేతగా నిలిచిన ముంబై ఇండియన్స్ తర్వాతి ఐదు సీజన్లలో ఫైనల్ చేరలేకపోయింది. ఈ సీజన్‌ను ఘనంగా ప్రారంభించి 14 ఏళ్ల నిరీక్షణకు తెరదించిన ముంబై ఇండియన్స్.. అదే జోరు కనబర్చాలనే లక్ష్యంతో ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌కు ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో జయవర్ధనే మాట్లాడాడు. ఐపీఎల్‌లో పోటీ అత్యంత కఠినంగా ఉంటుందని చెప్పాడు.'పది జట్లతో కూడిన ఐపీఎల్‌లో పోటీ చాలా కఠినంగా ఉంటుంది. గత ఐదేళ్లలో మేం టైటిల్ గెలవలేకపోయాం. కానీ ప్లే ఆఫ్స్ రేసులో నిలిచాం. కాబట్టి మేం సరిగ్గా ఆడలేదనే ప్రశ్నే అనవసరం. గత కొన్నేళ్లుగా తమ జట్టు నిలకడగా రాణిస్తోంది. మా ప్రాసెస్‌పై మాకు నమ్మకం ఉంది. ఇక ముందూ భిన్నంగా చేయాల్సిన అవసరం లేదు. ఐదేళ్ల నుంచి మేం టైటిల్ గెలవలేదు. కానీ ఇప్పటికీ ఒక్క టైటిలూ నెగ్గని జట్లూ ఉన్నాయి. కాబట్టి, దాని గురించి మేం ఆందోళన చెందడం లేదు.'అని మహేల జయవర్ధనే స్పష్టం చేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబై ఇండియన్స్.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 162 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్(36 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 51) హాఫ్ సెంచరీతో రాణించగా.. రోహిత్ శర్మ(26 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 35) విలువైన పరుగులు చేశాడు. ఢిల్లీ బౌలర్లలో ముఖేష్ కుమార్ రెండు వికెట్లు తీయగా.. లుంగి ఎంగిడి, అక్షర్ పటేల్, విప్రజ్ నిగమ్, నటరాజన్ తలో వికెట్ తీసారు. అనారోగ్యంతో ఈ మ్యాచ్‌కు హార్దిక్ పాండ్యా దూరం కాగా.. సూర్యకుమార్ యాదవ్ తాత్కాలిక సారథిగా జట్టును నడిపిస్తున్నాడు.

## 10న విడుదలవుతున్న డెకాయిట్

### ట్రైలర్ విడుదల చేసిన చిత్ర బృందం




అడివి శేష్ హీరోగా రానున్న రొమాంటిక్ యాక్షన్ మూవీ 'డెకాయిట్' షానీల్ డియో దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించారు. ఏప్రిల్ 10న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. వరుస విజయాలతో బాక్సాఫీస్ వద్ద తనకంటూ ఒక ప్రత్యేక బ్రాండ్‌ను క్రియేట్ చేసుకున్న హీరో అడివి శేష్. తన తదుపరి చిత్రం 'డెకాయిట్' తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. మృణాల్ ఠాకూర్‌తో ఆయన కెమిస్ట్రీ ఈ సినిమాకు మెయిన్ హైలైట్ కానుంది. ఈ చిత్రంతో ఏప్రిల్ 10న విడుదల కాబోతున్న తరుణంలో శేష్ వరుస ప్రమోషన్స్ లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణంలోని కీలక విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా తన సినిమాలను నమ్మి పెట్టుబడి పెట్టిన నిర్మాతలకు ఇప్పటివరకు నష్టాలు రాలేదని ఆయన గర్వంగా చెప్పుకొచ్చారు. 'ఇప్పటివరకు నాతో పని చేసిన ప్రొడ్యూసర్స్ అందరూ లాభాలు గడించారు. వాళ్ళు పెట్టిన ప్రతి రూపాయికి న్యాయం జరిగిందని నేను నమ్ముతున్నాను' అని శేష్ పేర్కొన్నారు. కేవలం నటుడిగానే కాకుండా, స్క్రిప్ట్ విషయంలో కూడా శేష్ తీసుకునే జాగ్రత్తలే ఆయన సినిమాల మినిమమ్ గ్యారెంటీ సక్సెస్‌కు కారణమని ఇండస్ట్రీ టాక్. అలాగే తన కెరీర్‌లో మర్చిపోలేని సినిమా గురించి ప్రస్తావిస్తూ.. గూఢచారి నా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. ఆ సినిమా ఇచ్చిన సక్సెస్ వల్లే ఈరోజు నేను ఇలాంటి భారీ ప్రాజెక్టులు చేయగలుగుతున్నాను' అని ఎమోషనల్ అయ్యారు. ఆ సినిమాతో వచ్చిన గుర్తింపు శేష్‌ను కేవలం తెలుగులోనే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో ఒక నమ్మకమైన హీరోగా నిలబెట్టిందన్నారు.

-------------

# రాముడు, పరశురాముడు..
# రెండూ రణ్‌బీర్ కపూరే

**ద్విపాత్రాభినయం గురించి వెల్లడించిన రణ్‌బీర్**



ప్రకటించిన నాటినుంచే అందరి దృష్టిని ఆకర్షిస్తోంది 'రామాయణ'. ఇటీవల దీని టీజర్ విడుదలై మంచి స్పందనను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి రణ్‌బీర్ ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఇందులో ఆయన ద్విపాత్రాభినయం చేసినట్లు తెలిపారు. ఇందులో రణ్‌బీర్ శ్రీరాముడితో పాటు పరశురాముడి పాత్రను కూడా పోషిస్తున్నట్లు స్వయంగా వెల్లడించారు. 'శ్రీ మహావిష్ణువు ఆరో అవతారం పరశురాముడు. ఈ సినిమాలో శ్రీరాముడితో పాటు పరశు రాముడిగా కూడా నటించే అవకాశం రావడం నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నా. ఇలాంటి సినిమాల్లో నటించేటప్పుడు బాడీ లాంగ్వేజ్ మాత్రమే కాదు.. ఆ పాత్రల వెనక ఉన్న ఆధ్యాత్మికతను, భావోద్వేగాలను లోతుగా అర్థం చేసుకోవడం ముఖ్యం. 'రామాయణ' చిత్రీకరణకు ముందు ఏడాది పాటు ఆ పాత్రల గురించి బాగా తెలుసుకున్నానని రణ్‌బీర్ తెలిపారు.ప్రస్తుతం 'రామాయణ'కు సంబంధించిన మరో వార్త కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమా కోసం ఓ ఓటీటీ సంస్థ భారీ డీల్‌కు ముందుకు వచ్చిందిట. కానీ, నిర్మాత నమిత్ మల్హోత్రా ఆ డీల్‌ను తిరస్కరించినట్లు తెలుస్తోంది. రెండు భాగాలకు కలిపి ఓటీటీ సంస్థ రూ.1000 కోట్లకు అడగ్గా.. ఆయన దాన్ని తిరస్కరించారట. ఈ డిజిటల్ హక్కుల విషయంలో ఆయన 'ధురంధర్' చిత్రబృందం వ్యూహాన్ని అనుసరించాలని చూస్తున్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. మొదట పార్ట్ వన్‌తో డీల్ కుదుర్చుకుని అది విడుదలైన తర్వాత దానికి వచ్చిన స్పందనను బట్టి రెండో భాగానికి ఒప్పందం కుదుర్చుకోవచ్చని నిర్మాత భావిస్తున్నట్లు సమాచారం. రూ.4000 కోట్లతో అత్యంత భారీ బ్జడెట్‌తో ఈ ప్రాజెక్ట్ రానుంది. ఇప్పటికే మొదటి భాగం చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం దాని వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయి. రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ , సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మొదటి పార్ట్ ఈ ఏడాది దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానున్నాయి. తాజాగా ఈ సినిమా రన్‌టైంకి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఇటీవల అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో హాలీవుడ్ మీడియాతో 'రామాయణ్' సినిమా విశేషాలను పంచుకుంటున్న సమయంలో.. రణ్‌బీర్ కపూర్ అతడికి తెలియకుండానే సినిమా రన్‌టైం గురించి నోరు జారడు. ఈ సినిమా గురించి రణ్‌బీర్ మాట్లాడుతూ.. దాదాపు 6 గంటల ఎపిక్ విజువల్స్‌తో ఈ సినిమా రాబోతుంది. రామాయణం అనేది ఒక మహా కావ్యం. దీనిని ఏమాత్రం కుదించకుండా, ప్రతి కీలక ఘట్టాన్ని అద్భుతంగా వెండితెరపై ఆవిష్కరించేందుకే మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని రణ్‌బీర్ తెలిపాడు.

------------

## అంతర్జాతీయ వేదికపై మరోసారి.. అరుదైన ఘనత సాధించిన రష్మిక!



పేరుకే కన్నడ బ్యూటీ.. నేడు టాలీవుడ్ స్టార్ హీరోయిన్గా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న రష్మిక మందన్న గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు.. అందం అభినయంతో కాదు నటనతో ఊహించని ఇమేజ్ సొంతం చేసుకుంది ఈ చిన్నది.. నేడు పాన్ ఇండియా స్టార్ హీరోయిన్గా చలామణి అవుతున్న ఈమె.. గత మూడు సంవత్సరాలుగా వరుస చిత్రాలతో.. ఊహించని విజయాలతో.. బాక్సాఫీస్ కలెక్షన్స్ తో స్టార్ హీరోల రికార్డులను కూడా బ్రేక్ చేస్తోంది అనడంలో సందేహం లేదు. పుష్ప, పుష్ప 2, యానిమల్, ఛావా, సికందర్ , ది గర్ల్ ఫ్రెండ్, కుబేర ఇలా వరుస పెట్టి సినిమాలు చేస్తూ బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్స్ వసూలు చేస్తూ.. బాక్సాఫీస్ క్వీన్ గా పేరు సొంతం చేసుకుంది రష్మిక మందన్న . ఇదిలా ఉండగా అటు కెరియర్ పరంగా బిజీగా మారిన ఈమె.. ఇటు వ్యక్తిగతంగా తన ప్రాణ స్నేహితుడైన విజయ్ దేవరకొండ తో ఏడడుగులు కూడా వేసింది. ఇక ఇప్పుడు వివాహితగా మారిన తర్వాత తన భర్త విజయ్ దేవరకొండ తో కలిసి చేస్తున్న తొలి చిత్రం రణబాలి. ఇప్పటికే ఈ సినిమాలోని రాయలసీమ ప్రాంతానికి సంబంధించి షూటింగ్ షెడ్యూల్ ను పూర్తి చేసుకున్నారు. మరొకవైపు మైసా అనే సినిమాలో కూడా నటిస్తోంది రష్మిక . ఇలా కెరియర్ పరంగా వరుస చిత్రాలతో బిజీగా మారిన ఈమె తాజాగా మరోసారి అంతర్జాతీయ వేదికపై కనిపించనుంది. అంతేకాదు ఈ అరుదైన అవకాశాన్ని అందుకున్న మొట్టమొదటి భారతీయ సినీ నటిగా పేరు కూడా సొంతం చేసుకుంది రష్మిక. ఇండియా స్వీట్ హార్ట్ గా రష్మిక.. పూర్తి వివరాల్లోకి వెళితే.. జపాన్ లోని టోక్యోలో మే 23వ తేదీన జరగనున్న "క్రంచీరోల్ యానిమే అవార్డ్స్ 2026"లో రష్మిక ప్రజెంటర్ గా వ్యవహరించబోతోంది. ఈ ప్రతిష్టాత్మక వేదికపై ఈమె రెండవసారి కనిపించడం గమనార్హం.. 2024 లోనే ఈమె ఈ అవార్డ్స్ వేడుకల్లో ప్రజెంటర్ గా సందడి చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరొకసారి ఈ అవకాశం అందుకోవడంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## డైరెక్టర్లకు రైటర్లకు పని పెట్టిన యాంగ్రీ యంగ్ మెన్!



: ఓడలు బల్లవుతాయి..బల్లు ఓడలవుతాయి అంటారు పెద్దలు. ఇది జీవితంలో సహజం. ఎప్పుడు ఎవరి స్థార్ తిరుగుతుందో..ఎవరి స్థానం ప్రధాన స్థాయికి చేరుకుంటుందో ఇక్కడ ఎవరూ చెప్పలేరు. కాలాన్ని బట్టి మార్పులు వస్తుంటాయి. వాటిని అంతే హుందాతో స్వీకరించిన వారు విజయవంతంగా కెరీర్‌లో దూసుకుపోతూ ముందుకు సాగుతుంటారు. ఆ మార్పులు స్వీకరించని వారు అక్కడే ఉండిపోతారు. కాల క్రమేణా తెరమరుగవుతుంటారు. ఇదే విషయాన్ని బాగా ఒంటబట్టించుకున్నట్టున్నాడు యాంగ్రీ యంగ్ మెన్‌గా పేరు తెచ్చుకున్న డా. రాజశేఖర్.యాంగ్రీ యంగ్‌మెన్ డాక్టర్ రాజశేఖర్..ఒక దశలో పవర్ ఫుల్ కాప్ స్టోరీస్‌కి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన హీరో. అంకుశం, ఆహుతి, ఆవేశం వంటి పవర్‌ఫుల్ స్టోరీస్‌తో ప్రేక్షకుల్లో పోలీస్ అంటే ఇలా ఉండాలని ఓ ట్రేడ్ మార్క్‌ని సెట చేసి హీరోగా ప్రత్యేకతను చాటుకున్న డా. రాజశేఖర్ ఆ తరువాత ఆ స్థాయిలో ఆకట్టుకోవడంతో తడబడ్డారు. ఏజ్ ఫ్యాక్టర్, మారిన పరిస్థితులు, ప్రేక్షకుల అభిరుచి కారణంగా ఆయన హీరోగా రేసులో వెనకబడ్డారు. ఈ విషయాన్ని చాలా ఆలస్యంగా గ్రహించిన ఆయన కొత్త తరహా పాత్రలతో సెండ్ ఇన్నింగ్స్‌ని స్టార్ట్ చేయాలని చాలా ఏళ్లుగా ప్రయత్నిస్తున్నారు.

కానీ ఏదీ వర్కవుట్ కాలేదు. ఒకటి రెండు సినిమాలు అంగీకరించినా వారు రాజశేఖర్ వంటిప్రొటెన్షియల్ ఉన్న స్టార్‌ని ఉపయోగించుకోవడంతో, ఆయన క్యారెక్టర్‌ని పవర్ ఫుల్‌గా డిజైన్ చేయడంలో ఫెయిలయ్యారు. దాంతో రాజశేఖర్ సెకండ్ ఇన్నింగ్స్ ప్రశ్నార్థకంలో పడింది. కోవిడ్ కారణంగా ఆరోగ్య సమస్యల్ని ఎదుర్కొని చావు దాకా వెళ్లొచ్చిన ఆయనకు ఇప్పటికి సరైన సినిమా దొరికింది అదే –బైకర్–. శర్వానంద్ హీరోగా నటించిన బైక్ రేసింగ్ నేపథ్యంలో రూపొందిన ఈ సినిమాలో డా. రాజశేఖర్ ఆయన ఇమేజ్‌కి తగ్గ క్యారెక్టర్‌లో నటించి మెప్పించారు.

## ఆది సాయికుమార్ కొత్త చిత్రం... 'సైరాభాను'




యంగ్ హీరో ఆది సాయికుమార్ తన కొత్త సినిమాను అధికారికంగా ప్రారంభించారు. ఫణి కృష్ణ సిరికి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి "సైరాబాను' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. శుక్రవారం ఈ సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా మొదలైంది.

ఇటీవలే 'కె-ర్యాంప్' చిత్రంతో సంచలన విజయం అందుకున్న ప్రముఖ నిర్మాత రాజేష్ దండా తన హాస్య మూవీస్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో ఆది సాయికుమార్ సరసన బాంధవి శ్రీధర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సందర్భంగా విడుదల చేసిన టైటిల్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. గులాబీ రంగు మేఘం, దాని కింద 'ప్రేమ, విశ్వాసం, విధికి సంబంధించిన ఒక సరదా ప్రయాణం' అనే ట్యాగ్‌లైన్‌తో రొమాంటిక్ ఫీల్‌ను కలిగిస్తోంది.

విశ్వసనీయ సమాచారం ప్రకారం, ఇది ఒక హిందూ-ముస్లిం ప్రేమకథ అని, వినోదభరితంగా సాగుతుందని తెలుస్తోంది. రాజమండ్రి, హైదరాబాద్ నగరాల నేపథ్యంలో కథ నడుస్తుంది. పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కిరణ్ అబ్బవరం, రామ్ అబ్బరాజు, కోన వెంకట్ తదితరులు హాజరై చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

'శంబాల'తో కెరీర్‌లో మంచి హిట్ అందుకున్న ఆది సాయికుమార్, ప్రస్తుతం కథాబలం ఉన్న కమర్షియల్ చిత్రాలను ఎంచుకుంటున్నారు. ఈ చిత్రానికి శేఖర్ చంద్ర సంగీతం అందిస్తుండగా, రామ్ రెడ్డి సినిమాటోగ్రఫీ, చోటా కె ప్రసాద్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com